ప్రజాశక్తి
గురువారం 3 అక్టోబర్ 2024 8 పేజీలు
ప్రకాశం బాపట్ల

అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న రేకుల షెడ్లు ఇవే..

అధికారం అండతో స్థిరాస్తులనూ కాజేస్తున్నారు.!

- రిజిస్ట్రేషన్‌తో హక్కులు పొందిన అక్రమార్కుడు.!
- లబోదిబోమంటున్న బాధితుడు

ప్రజాశక్తి-మార్కాపురం

అధికారంలో ఎవరున్నా... పేద, మధ్య తరగతి ప్రజల స్థిరాస్తులకు కూడా రక్షణ లేకుండా పోతోంది. అక్రమంగా ధృవీకరణ పత్రాలు పుట్టించి.. అదికారుల సహకారంతో రిజిస్ట్రేషన్ కూడా చేయించేసుకుంటున్నారు. అధికార పార్టీ నేతలకు అధికారులు సైతం వత్తాసు పలకడంతో అక్రమార్జన సులువుగా జరిగిపోతోంది. బాధితులు మాత్రం లబోదిబోమని విలపించడం తప్ప ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారు.

మార్కాపురం మండలంలో గజ్జల కొండ గ్రామం అతి పెద్ద పంచాయతీగా ఉంది. ఆ పంచాయతీలో ఏడు గ్రామాలకు గజ్జలకొండ ప్రధాన కేంద్రం. అక్కడ బస్టాండు సెంటరులో స్థలానికి గిరాకీ ఉంది. అక్కడ ఉన్న భూమి అంతా గ్రామ కంఠంగా ఉంది. పూర్వీకుల నుంచి ఆ ప్రాంతంలో కొందరు నివాసాలు ఏర్పరచుకోగా... మరికొందరు చిరు వ్యాపారాలు సాగిస్తున్నారు. అదే గ్రామానికి చెందిన సిందె లింగోజికి స్థలం ఉంది. సర్వే నెంబరు 265లో 255.55 చ.గ. విస్తీర్ణంలో ఉన్న స్థలంలో కొంత భాగం నివాసం ఏర్పరచుకున్నారు. ముందు భాగాన రేకుల షెడ్లు వేసుకుని చిరు వ్యాపారం సాగిస్తున్నాడు. లింగోజికి జీవనాధారం కూడా అదే. అక్కడ ఉన్న స్థలం తప్ప మరే ఆధారం లేదు. ఆ స్థలం 1941 నుంచి లింగోజి పూర్వీకుల నుండి సంక్రమించింది. దాయదు అయిన సిందె వెంకటేశ్వరరావు నుంచి సిందె లింగోజి కొనుగోలు చేసి స్థిర నివాసం ఏర్పరచుకున్నారు. అక్కడ ఉన్న చిరు వ్యాపారాలకు, నివాసానికి విద్యుత్ మీటర్లు కూడా అతని పేరుతో ఉన్నాయి. పంచాయతీలో పన్నులు కూడా అతని పేర చెల్లిస్తున్నారు. ఆ స్థలానికి సంబంధించి సర్వేయర్ అనుభవంలో ఉన్నట్లుగా సర్టిఫికెట్ కూడా ఇవ్వడం జరిగింది. విఆర్ఒ కూడా ఆ స్థలం సిందె లింగోజిదేనని ధృవీకరించారు. లింగోజి అనే వ్యక్తికి ఆ స్థలంపై ▶ 2లో

కలిసిరాని ఖరీఫ్.!

పొలంలోనే ఉరకెత్తిన వరి పైరు (ఫైల్)

- జిల్లాలో రైతులకు సాగు కష్టాలు
- వర్షం పడితే ఒక వైపు నష్టం..
- వర్షం పడకపోతే మరో వైపు కష్టం
- కాలువలకు మరమ్మతులు లేక పంటలను కోల్పోతున్న రైతులు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఈ ఏడాది ఖరీఫ్ ప్రారంభం నుంచి జిల్లాలోని రైతులు పంటల సాగు కష్టాలు ఎదుర్కొంటూనే ఉన్నారు. జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో అధిక వర్షాలు, వరదలు రైతులను నష్టాల పాల్జేయగా.. కొన్ని ప్రాంతాల్లో పంటల సాగుకు కావలసిన నీరు లభించక రైతులు కష్టాల పాలవుతున్నారు. మొత్తంగా చూస్తే ఖరీఫ్ రైతులకు కలిసిరానట్లయింది. వర్షం పడితే ఒక వైపు నష్టం, వర్షం పడకపోతే మరోవైపు పంటలకు కష్టం అన్నట్లుగా అయ్యింది. ఎన్ని ప్రభుత్వాలు మారినా వ్యవసాయంలో అతి ముఖ్య పాత్ర పోషించే సాగునీటి కాలువలు, మురుగు కాలువల మరమ్మతుల గురించి పట్టించుకోని కారణంగా పంటలకు నీరందక, మురుగు బయటకు వెళ్లే వీలు లేక రైతులు పంటలను కోల్పోతున్నారు.

గతేడాదితో పోల్చి చూస్తే ఈ ఏడాది వర్షపాతం బాగానే ఉంటుందని పంటల సాగుకు కావలసిన మేర వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ చెప్పడం జరిగింది. అనుకున్నట్లుగానే వర్షాలు దండిగా పడి జలాశయాలు నిండాయి. రైతులు పంటల సాగు చేపట్టారు. జిల్లాలో ఖరీఫ్‌లో సాధారణ సాగు విస్తీర్ణం 3,50,689 ఎకరాలు కాగా సెప్టెంబరు నెలాఖరు నాటికి 2,69,265 ఎకరాల్లో వివిధ పంటల సాగును రైతులు చేపట్టారు. అంటే 81 వేల ఎకరాల్లో ఖరీఫ్ సాగు నిలిచిపోయింది. జిల్లాలో ఒక్క వరిపైరు సాధారణ సాగు విస్తీర్ణం 2,56,469 ఎకరాలు కాగా 2,16,456 ఎకరాల్లో సాగు జరిగింది. జిల్లాలో 40 వేల ఎకరాల్లో వరిసాగు జరగలేదు. అయితే ఖరీఫ్‌లో జిల్లాలోని కృష్ణా, పశ్చిమ డెల్టాపరిధిలో ఉన్న వేమూరు, రేపల్లె, బాపట్ల నియోజకవర్గాల పరిధిలోనూ అత్యధికంగా వరి సాగు జరుగుతోంది. చీరాల, పర్చూరు ప్రాంతంలో కొద్ది మేర మాత్రమే వరి సాగు చేస్తారు. ఇక్కడ వరి రబీసాగు అధికంగా జరుగుతోంది. కానీ ఈ సారి ఖరీఫ్ ప్రారంభం నుంచి సాధారణ వర్షపాతాన్ని మించి వర్షం కురవడంతో రైతులు నష్టపోతూ వచ్చారు. జూన్‌లో సాధారణ వర్షపాతం ▶ 2లో

కుట్రపూరిత వైఖరిపై పోరాడాలి

- కార్మిక సంఘాల ఐక్యవేదిక డిమాండ్
- ఒంగోలు, కలెక్టరేట్ వద్ద నిరసన దీక్ష

8లో ▲

మహాత్ముని స్ఫూర్తితో జిల్లా అభివృద్ధి

గాంధీజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి స్వామి

మంత్రి స్వామి

8లో ▲

సిఎం చంద్రబాబు హామీల అమలుకు చర్యలు

- 22 హామీల్లో 9 పరిష్కారం
- పురోగతిలో 11 హామీలు
- హర్షం వ్యక్తం చేస్తున్న మద్దిరాలపాడు గ్రామస్తులు

మద్దిరాలపాడు సభలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు (ఫైల్)

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్, నాగులుప్పలపాడు

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం, మద్దిరాలపాడులో నిర్వహించిన 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో ఇచ్చిన హామీల అమలుకు అధికారులు చర్యలు చేపట్టారు. గ్రామంలో జరిగిన బహిరంగ సభలో సిఎం 22 హామీలను ఇస్తే అందులో 9 సమస్యలను అధికారులు పరిష్కరించారు. మరో 11 హామీలు పురోగతిలో ఉన్నాయి. ప్రధానంగా పఠాన్ బీబీ, ఖాజావలి ఇంటి నిర్మాణానికి రూ.65,150 లబ్ధిదారునికి చెక్కు అందజేసి అధికారులు సమస్యను పరిష్కరించారు. ఇదే దంపతుల కుమారి రజియాబేగంకు ఇంటర్మీడియటల్ మొదటి సంవత్సరం అడ్మిషన్ కోసం అడగగా, శ్రీ హర్షిణి విద్యా సంస్థల అధినేత గోరంట్ల రవికుమార్ ఆధ్వర్యంలో ఒంగోలు శ్రీ హర్షిణి జూనియర్ కళాశాలలో సీటు ఇప్పించారు. అదేవిధంగా వీరి కుమారుడు పఠాన్ కరిముల్లాకు మార్టూరు, వివేకానంద రెసిడెన్షియల్ పాఠశాలలో పదో తరగతి సీటు ఇప్పించారు. మద్దిరాలపాడు గ్రామంలో షాదీఖానా, ఖబరిస్థాన్ అభివృద్ధికి నిధులు కోరగా షాదీఖానాకు రూ.6 లక్షలు, ▶ 2లో

అధికారం అండతో స్థిరాస్తులనూ కాజేస్తున్నారు.!

(మొదటిపేజీ తరువాయి)

అన్ని హక్కులూ ఉన్నాయి.

ఆ స్థలం ఖరీదైనది కావడంతో అధికార పార్టీ నాయకుడొకరు దానిపై కన్నేశాడు. ఎలాగైనా కొట్టేయాలని గుట్టుచప్పుడు కాకుండా ప్రయత్నాలు మొదలుపెట్టాడు. అక్రమంగా ధృవపత్రాలు పుట్టించాడు. అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి నుండి కొనుగోలు చేసినట్లు ఏకంగా రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. ఈ రిజిస్ట్రేషన్ తతంగం అంతా గత నెల 26వ తేదీన మార్కాపురం సబ్ రిజిస్ట్రాఫీసులో జరిగిపోయింది.

విషయం కాస్తా... ఆ స్థలంలో ఎప్పటి నుంచో నివాసం ఉంటున్న సిందే లింగోజికి తెలియడంతో లబోదిబోమంటున్నాడు. నిలువ నీడ లేకుండా పోతే... తన కుటుంబం వీధిన పడాల్సిందేనని ఆందోళన చెందుతున్నాడు. సంబంధిత అధికారులు తనకు న్యాయం చేయాలని వేడుకుంటున్నాడు.

సిఎం చంద్రబాబు హామీల అమలుకు చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

ఖబరిస్థాన్ అభివృద్ధికి రూ.17 లక్షలు అంచనాలు రూపొందించగా, పనులు పురోగతిలో ఉన్నాయి. గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణాన్ని గ్రామస్తులు కోరగా, గ్రామంలో రూ.94 లక్షలు, బిసి కాలనీలో రూ.1.31 కోట్లు, ఎస్‌టి కాలనీలో రూ.11 లక్షలతో అంచనాలు సిద్ధం చేశారు. పనులు పురోగతిలో ఉన్నాయి. గ్రామంలో ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయి కనెక్షన్ అందించాలని గ్రామస్తులు కోరగా, జల్ జీవన్ మిషన్‌లో మొత్తం 19 లక్షలు మంజూరు చేశారు. పనులు పురోగతిలో ఉన్నాయి. సిఎం ఇచ్చిన హామీలు అమలుకు చర్యలు చేపట్టడంతో మద్దిరాలపాడు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బ్యాంకులో ఉద్యోగానికి ఎంపిక

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలోని నేతాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కోచింగ్ సెంటర్‌లో శిక్షణ పొందిన విద్యార్థి షేక్ లతీఫ్ కెనరా బ్యాంకులో క్లర్క్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఈ విషయాన్ని ఆ కోచింగ్ సెంటర్ గౌరవ సలహాదారులు కె.కాశిరెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగం సాధించిన లతీఫ్‌ను సిబ్బంది అభినందించారు.

కలిసిరాని ఖరీఫ్.!

(మొదటిపేజీ తరువాయి)

71 మిల్లీమీటర్లు కాగా 12 రోజులు వర్షాలు పడి 117.6 మి.మీ నమోదయింది. జులై నెలలో కూడా 15 రోజులు వర్షాలు పడడంతో 143.4 మి.మీ నమోదయింది. ఆగస్టులో 7 రోజులు మాత్రమే సాధారణ వర్షాలు పడడంతో పంటలకు ఇబ్బంది రాలేదు. కానీ సెప్టెంబరు నెలలో రెండు సార్లుగా 10 రోజుల పాటు వర్షాలు దంచికొట్టాయి. దీంతో 175.1 మి.మీ వర్షపాతం నమోదయింది. మొత్తంగా ఖరీఫ్ సీజన్ సాధారణ వర్షపాతం 504.5 మి.మీ కాగా 561 మి.మీ వర్షపాతం నమోదయింది. జిల్లాలో కొమ్మమూరు కాలువ కింద ఎద పద్ధతిలో వరి సాగు చేసిన రైతులు జూన్ నెలలో మొలకదశలోనే వరిపైరును నష్టపోయారు. తిరిగి నార్లు పోసి వరిసాగు చేశారు. సెప్టెంబరు నెల మొదటి వారంలో, చివరి వారంలో కురిసిన వర్షాలకు మరోసారి వరి రైతులు నష్టపోయారు. గత నెల మొదటి వారంలో కృష్ణానదికి వరదలు రావడంతో జిల్లాలోని 24 లంకగ్రామాలు మునగడంతో పాటు వేలాది ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. కృష్ణానది పరివాహక ప్రాంతంలో వరదలు వస్తే మురుగునీరు వెళ్లే వ్యవస్థ లేదు. దీంతో ఎక్కడి నీరు అక్కడే నిలిచిపోతుంది. పంట పొలాలు రోజుల తరబడి నీటిలో ఉన్న కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. వరదల కారణంగా పంటలు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం కొంత మేర అందింది. కానీ ఇటీవలి వర్షాల కారణంగా వరిపైరు నష్టపోయిన రైతుల గురించి పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇలా అధిక వర్షాలు జిల్లాలోని ఎగువ ప్రాంత రైతులను నష్టాలపాలు చేశాయి.

చీరాల, పర్చూరు ప్రాంత రైతుల పంట పొలాలకు సాగునీరందక పంటలు ఎండిపోతున్న దుస్థితి నెలకొంది. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో కొమ్మమూరు కాలువ దిగువ నున్న రైతులు వరి సాగుకు సందేహించారు. ఆయిల్ ఇంజన్లు, బోర్లు ఉన్న రైతులు వరిసాగుకు సన్నద్ధమయ్యారు. వర్షాలు పడటంతో కొమ్మమూరు కాలువ ద్వారా నీటి విడుదల జరిగింది. ఎగువ ప్రాంతంలో వరదల కారణంగా కొమ్మమూరు కాలువపై పలు చోట్ల గండ్లు పడ్డాయి. కాలువ కట్టలు దెబ్బతిన్నాయి. ఈ కారణంగా వరి పైరుకు నీరు సరిపడా అందక భూములు పొడిబారిపోవడం జరుగుతుంది. పంటను కాపాడుకోవడం కోసం రైతులు కాలువలపై ఆయిల్ ఇంజన్లు పెట్టి పొలాలకు నీరు పెట్టుకుంటున్నారు. దీంతో రైతులకు ఆయిల్ ఇంజన్ ఖర్చు అదనపు భారంగా మారింది. కొమ్మమూరు కాలువ గండ్లు పూడ్చితేనే మాగాణి భూములకు సరిపడా సాగునీరు వస్తుంది.

గత ప్రభుత్వ హయాంలో కృష్ణా పశ్చిమ డెల్టా పరిధిలోని సాగునీటి కాలువల మరమ్మతులు లేవు. వరదల కారణంగా కాలువకు పలు చోట్ల గండ్లు పడ్డాయి. దీంతో వస్తున్న కొద్దిపాటి నీరు కూడా పంట పొలాలకు చేరే వీలులేకుండా పోయింది. కాలువపై పడిన గండ్లను త్వరితగతిన పూడ్చివేస్తేనే సాగునీరు సరిపడా విడుదల చేయడం సాధ్యపడుతోంది. ఈ ప్రభుత్వ హయాంలో కూడా పనులు ముందుకు సాగడం లేదు. ప్రజాప్రతినిధులు ప్రకటనలకే పరిమితం అవుతున్నారు. జిల్లాలో అత్యధికంగా రైతులు మొన్నటి ఎన్నికల్లో దేశం కూటమిని బలపరిచారు. దీంతో స్థానిక ఎమ్మెల్యేలను ఏమీ అనలేక కొన్ని ప్రాంతాల్లో తామే కాలువల మరమ్మతులను చందాలు వేసుకుని చేసుకుంటున్నారు. నూతన ప్రభుత్వంలో అయినా జిల్లాలో ఉన్న అన్ని సాగునీటి కాలువలు, మురుగు కాలువల మరమ్మతులు చేపట్టి రైతులను ఆదుకోవాల్సి ఉంది. ప్రధానంగా లంక గ్రామాలు, ఆ ప్రాంత పంట భూములను కాపాడేందుకు సమగ్ర డ్రైనేజి వ్యవస్థ ఏర్పాటుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంది.

ఎరిక్షన్‌బాబును కలిసిన వెలుగు సిబ్బంది

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబును బుధవారం నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల వెలుగు సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిశారు. ఎరిక్షన్ బాబును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ డి.దానం, ఏపీఎంలు వెంకటయ్య, ఎడ్వర్డ్, కృపమ్మ, శ్రీనివాసరావు, పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

గాంధీ చూపిన బాటలో నడవాలి

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

సమాజంలో ప్రతి ఒక్కరూ గాంధీ చూపిన బాటలో నడవాలని జనశిక్షణ సంస్థాన్ ప్రోగ్రాం అధికారి ఎం.హరికృష్ణ పిలుపునిచ్చారు. గాంధీ జయంతి సందర్భంగా స్థానిక జనశిక్షణ సంస్థాన్ కార్యాలయంలో బుధవారం ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ అహింసా మార్గంలో దేశానికి గాంధీ స్వాతంత్ర్యాన్ని సాధించిపెట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్ట్రక్టర్ రోహిణి, సంస్థ అకౌంటెంట్ దుర్గా ప్రసాద్, జనశిక్షణ సంస్థాన్‌లో కుట్టు, జూట్ బ్యాగుల తయారీలో శిక్షణ పొందుతున్న మహిళలు పాల్గొన్నారు.

గాంధీ పార్కులో..

గాంధీ జయంతి సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు ఎలైట్ సిటిజన్స్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక గాంధీపార్కులోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఈదర వెంకటేష్, పార్థసారథి, సభ్యులు లక్ష్మణ స్వామి, తమ్మన ఆంజనేయులు, పబ్బిశెట్టి జనార్ధన్, తాత అశోక్, క్లబ్ ఫౌండర్ కూరపాటి రమేష్, జోన్ చైర్మన్ నైనాల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No: 275/2021

కామేపల్లి చౌదరి ఇంకొకరు ...... వాదులు

Vs

గోరంట్ల నాగేంద్రమ్మ మరికొందరు.... ప్రతివాదులు

To

D1) గోరంట్ల నాగేంద్రమ్మ W/o వెంకటసుబ్బయ్య
జె.పంగులూరు (గ్రామం), (మండలం)
బాపట్ల జిల్లా.

పై నంబరు దావాని వాదులు షెడ్యూల్ ఆస్తిలో బాగా పంపిణీకి దాఖలా చేసి మీకు ఎన్నిసార్లు సమనులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారని శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీరు తేది:13-11-2024న ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటలు లోపు పై కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొనేది. లేనిచో దావాని మీపరోక్షముగా తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో //

మోతుకూరి శుభాష్ బాబు
మురకొండ చంద్రశేఖర్
అడ్వకేట్స్, అద్దంకి

నోటీసు

మహారాజశ్రీ

మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఎ.నెం: 955/2017

ఓ.ఎస్.నెం: 390/2016

పఠాన్ ఖాశింబీ ..... పిటీషనర్

వర్సెస్

సయ్యద్ నూర్‌జహాన్ వగైరా ...... రెస్పాండెంట్లు

టు,

ఆర్-6) : సయ్యద్ నాయబ్ రసూల్,
తండ్రి: లేట్ మహబూబ్ బాష
ఇంటి నెం: 1-85, కాలువ బజారు, బేస్తవారిపేట,
ఆర్-7): సయ్యద్ హుసేన్‌బీ,
భర్త: ఆటో కరిముల్లా,
కాలువ బజారు, బేస్తవారిపేట.
ఆర్-8) : రహీమున్, భర్త: చంద్ర,
కాలువ బజారు, బేస్తవారిపేట.

పై నెంబరు పిటీషనర్ మీ ముగ్గురిని మీ తండ్రి అగు లేట్ సయ్యద్ మహబూబ్‌బాష గారి వారసులుగా పై దావాలో చేర్చుటకు పై పిటీషన్ దాఖలు చేసినందున పై పిటీషన్‌లో మీరు పై కోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనుటకు 21-10-2024కు వాయిదా వేసినారు. సదరు తేదీన ఉదయం 10:30 గంటలకు మీరు గానీ, మీ తరపు వకీలు ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు విమర్శచేసి తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 21-10-2024

సయ్యద్ అలి జహీర్
అడ్వకేట్, మార్కాపురం.
సెల్ : 9490281499.

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No: 275/2021

కామేపల్లి చౌదరి ఇంకొకరు ...... వాదులు

Vs

గోరంట్ల నాగేంద్రమ్మ మరికొందరు.... ప్రతివాదులు

To

D2) ముప్పరాజు కోటేశ్వరమ్మ W/o నరసింహారావు,
స్వాతి కళ్యాణ మండపం ప్రక్కన, ఒంగోలు

పై నంబరు దావాని వాది షెడ్యూల్ ఆస్తిలో బాగా పంపిణీ చేయమని దాఖలా చేసి మీకు ఎన్నిసార్లు సమనులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారని శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీరు తేది 13-11-2024 న ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటలు లోపు పై కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొనేది. లేనిచో దావాని మీపరోక్షముగా తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో //

మోతుకూరి శుభాష్ బాబు
మురకొండ చంద్రశేఖర్
అడ్వకేట్స్, అద్దంకి

కావలి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఏ.ఎస్. నెం.12/2021

బిట్వీన్ :

1. **జంపాని వెంకటేశ్వర్లు,** తండ్రి లేట్ పెద **చెంచయ్య,** హిందూ, వయస్సు 75 సంIIలు, నివాసం : కొనదిన్నె గ్రామం/ పోస్టు, కావలి మండలం, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా. - అప్పిలెంట్

వర్సెస్

మొఘల్ రిజ్వాన్ బేగ్,
మరియు ఇతరులు - రెస్పాండెంట్స్

నోటీసు

ఆర్.11) **మొఘల్ వసీం,** భర్త లేట్ **అజీమ్ బేగ్,** ముస్లిం, వయసు 50 సంIIలు,
ఆర్.12) **మొఘల్ వసీం** భర్త లేట్ **అజీమ్ బేగ్,** ముస్లిం, వయస్సు 30సంIIలు,
ఆర్.13) **మొఘల్ కరిష్మా,** తండ్రి లేట్ **అజీమ్ బేగ్,** ముస్లిం, వయస్సు 25సం.లు,
ఆర్.14) **మొఘల్ హుసానా,** తండ్రి లేట్ **అజీమ్ బేగ్,** ముస్లిం, వయస్సు 22సం.లు, రెస్పాండెంట్స్ 11 నుండి 14 వరకు నివాసం: C/o బుడే సాహెబ్, పెద్దమసీదు సెంటర్, ఇస్లాంపేట, బాపట్ల టౌన్, బాపట్ల జిల్లా.
అనువారికి,

పై నెంబరు అప్పీలులోమీరు 11వ, 12వ, 13వ, 14వ రెస్పాండెంట్స్ అయివుండి ఉన్నారు. ఈ నెంబరు అప్పీలులో అప్పెలెంట్ అప్పీలు దాఖలు చేసుకొని ఉండి ఉన్నందున శ్రీ కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం **తే04-10-2024ది** నకు వాయిదా వేసి యున్నారు. కావున మీరు ఆరోజు **ఉదయం 10.30 గంటలకు** పై కోర్టులో మీరు గాని, మీ వకీలు ద్వారాగాని హాజరై, ఆక్షేపణలు తెలుపుకొనవలెను.లేని యెడల మిమ్ములను ఎక్స్ పార్టీగా తీర్మానించబడును.

వాయిదా తే04-10-2024ది

ఇట్లు,
జి.రాజేంద్రవరప్రసాద్,
పి.వి.రమణారెడ్డి,
జి.రవీన
అడ్వకేట్స్, కావలి.
ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు: మార్కాపురం

ఐ.పి.నెం:10/2024

పెరికే విజయ్ ...... పిటీషనర్

వర్సెస్

చెవుల గాలయ్య మరియు ఇతరులు .. రెస్పాండెంట్లు

టు,

1) కటికల నాగమ్మ, భర్త: నాగయ్య **(ఆర్-25)**
నివాసం: కేతగుడిపి గ్రామం,
తర్లుపాడు మండలం, ప్రకాశం జిల్లా.
2) మేడపాటి రామిరెడ్డి, తండ్రి: చంద్రశేఖరరెడ్డి **(ఆర్-27)**
నివాసం: కేతగుడిపి గ్రామం,
తర్లుపాడు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటీషన్‌లోని పిటీషనర్, రెస్పాండెంట్లు 1 నుండి 28 మందిపై ఇన్‌సాల్వెన్సీ పిటీషన్ సెక్షన్ 10 ప్రకారం పైన తెలిపిన కోర్టులో పిటీషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్‌లో పైన తెలిపిన 25వ రెస్పాండెంట్ మరియు 27వ రెస్పాండెంట్లు నోటీసులు అందుకోలేదు. అందున గురించి కోర్టులో పేపరు ప్రకటన ద్వారా నోటీసులు 25 మరియు 27వ రెస్పాండెంట్లకు అందునట్లు పిటీషన్ దాఖలు చేయగా, మీ నోటీసు నిమిత్తం తేదీ: 16-10-2024న వాయిదా వేసియున్నారు. కనుక ఆ రోజున ఉదయం 10:30 గంటలకు పైన తెలిపిన కోర్టులో స్వయముగా లేదా వకీలు ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

కె.రాధిక,
ఎం.శ్రీను
పిటీషనర్ తరపు న్యాయవాదులు

మహారాజశ్రీ 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, ఒంగోలు

OS No : 699/2022

IA No : 507/2022

IN

OS No : 699/2022

బండారు స్రవంతి ... వాది /పిటిషనర్

వర్సెస్

కొణిదేన అంజమ్మ మరియు ఇతరులు
..... ప్రతివాది/ రెస్పాండెంట్స్

To

కొణిదేన అంజమ్మ, (D1 & R1)
భర్త లేటు రామస్వామి, నివాసము తెల్లపాడు
గ్రామం, మద్దిపాడు మండలం, ప్రకాశం జిల్లా,

పై దావా లో వాది మీపై మీ భర్త లేటు కొణిదేన రామస్వామి చేసి బాకి వసూలు కొరకు మీపై దావా వేసి యున్నారు ఆ దావాలో మీరు ఒకటవ ప్రతివాది అయిన్నారు అదేవిధంగా IA No: 507/2022 అటాచ్ మెంట్ బిఫోర్ జడ్జిమెంట్ కొరకు వేసి యున్నారు. ఆ పిటిషన్ లో మీరు ఒకటో రెస్పాండెంట్ అయి ఉన్నారు. దావా మరియు పిటిషన్ నోటీసులు మీకు ఎన్నిసార్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా కోర్టు వారు మీకు నోటీసు జారీ చేయమని ఆర్డర్ వేసి ఉన్నారు కావున మీరు తేదీ 24-10-2024న ఉదయం 10.30 నిమిషాలకి పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపనులు తెలుపుకొనగలరు లేనియెడల మీ పరోక్షమునందు దావా తీర్మానించబడునని తెలియ పరచడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
నాగిశెట్టి మోహన్ దాస్
మామిడాల మనోహర్
అడ్వకేట్స్, ఒంగోలు

మహారాజశ్రీ 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు,ఒంగోలు

OS No : 700/2022

IA No : 508/2022

IN

OS No : 700/2022

అప్పిశెట్టి మోహన్‌కృష్ణ .. వాది /పిటిషనర్

వర్సెస్

కొణిదేన అంజమ్మ మరియు ఇతరులు
..... ప్రతివాది/ రెస్పాండెంట్స్

To

కొణిదేన అంజమ్మ, **(D1 & R1)**
భర్త లేటు రామస్వామి, నివాసము తెల్లపాడు
గ్రామం, మద్దిపాడు మండలం, ప్రకాశం జిల్లా,

పై దావా లో వాది మీపై మీ భర్త లేటు కొణిదేన రామస్వామి చేసి బాకి వసూలు కొరకు మీపై దావా వేసి యున్నారు ఆ దావాలో మీరు ఒకటవ ప్రతివాది అయిన్నారు అదేవిధంగా IA No: 508/2022 అటాచ్ మెంట్ బిఫోర్ జడ్జిమెంట్ కొరకు వేసి యున్నారు. ఆ పిటిషన్ లో మీరు ఒకటో రెస్పాండెంట్ అయి ఉన్నారు. దావా మరియు పిటిషన్ నోటీసులు మీకు ఎన్నిసార్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా కోర్టు వారు మీకు నోటీసు జారీ చేయమని ఆర్డర్ వేసి ఉన్నారు కావున మీరు తేదీ 24-10-2024 న ఉదయం 10.30 నిమిషాలకి పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపనులు తెలుపుకొనగలరు లేనియెడల మీ పరోక్షము నందు దావా తీర్మానించ బడునని తెలియపరచడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
నాగిశెట్టి మోహన్ దాస్
మామిడాల మనోహర్
అడ్వకేట్స్, ఒంగోలు

హామీలేనా.. అమలు లేదా..?

- మినీ అంగన్‌వాడీ కేంద్రాల వర్కర్లపై అధిక పనిభారం
- అరకొర వేతనాలే దిక్కు
- ఆర్థిక ఇబ్బందులతో సతమతం
- పూర్తి స్థాయి వర్కర్లుగా గుర్తించాలని డిమాండ్

అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చిన చిన్నారులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

తాము అధికారంలోకి వస్తే అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరిస్తామని ఎన్నికలకు ముందు కూటమి నేతలు హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చారు. వంద రోజులు గడిచింది. అయినా అంగన్‌వాడీల సమస్యలపై దృష్టి సారించలేదు. సమస్యలు పరిష్కరిస్తారని ఆంగన్‌వాడీలు కూటమి ప్రభుత్వంపై గంపెడు ఆశలతో ఎదురు చూస్తున్నారు. వేతనాలు పెంచి, సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని వారు కోరుతున్నారు.

అంగన్‌వాడీ సేవలు ఇలా..

చిన్నారులు, గర్భిణులు పౌష్టికాహారం అందించాలన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం అంగన్‌వాడీ వ్యవస్థను ప్రవేశ పెట్టింది. జిల్లాలోని 13 ప్రాజెక్టుల పరిధిలో 2903 మెయిన్, 227 మినీ అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వాటిలో 2,596 మంది అంగన్‌వాడీలు కార్యకర్తలు, 2,548 ఆయాలు పనిచేస్తున్నారు. మినీ అంగన్‌వాడీ కేంద్రాల్లో 227 మంది కార్యకర్తలు విధులు నిర్వహిస్తున్నారు. అన్ని కేంద్రాల్లో కలిపి 3.50 లక్షలు మంది చిన్నారులు ఉన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు నెలకు రూ.11,500, హెల్పర్‌కు, మినీ వర్కర్‌కు రూ.7 వేలు చొప్పున వేతనంగా ఇస్తున్నారు.

అంగన్‌వాడీలు అప్పుడే పుట్టిన చిన్నారుల నుంచి 6 సంవత్సరాల వయస్సు వరకు ప్రతి నెల వారి బరువు, ఎత్తుని కొలిచి ఆన్‌లైన్‌లో రికార్డుల్లో నమోదు చేయాలి. ఒక్కో సెంటర్ పరిధిలో సుమారు 50 మంది పిల్లలు ఉంటున్నారు. కేంద్రాలలో నిర్వహిస్తున్న ప్రీస్కూల్ కార్యక్రమాలు, ఇతర అంశాలు ఎప్పటికప్పుడు ప్రతిరోజు సుమారు 20 వరకు ఫొటోలు తీసి ఐసిడిఎస్ అధికారులకు చేరవేయాలి. గర్భిణులు, బాలింతల ఆరోగ్య సమాచారం తెలుసుకుంటూ వారికి పౌష్టికాహారం అందించాల్సి ఉంటుంది. అయితే అంగన్‌వాడీలకు నాణ్యత లేని సెల్‌ఫోన్లు ఇచ్చారు. అవి పనికి రాకుండా పోయాయి. దీంతో సొంత ఫోన్‌లతో డేటా పనులు పూర్తి చేయాల్సి వస్తుంది. పలు ప్రాంతాల్లో సెల్ ఫోన్ సిగ్నల్స్ సక్రమంగా పనిచేయని సందర్భాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

అంగన్‌వాడీలపై పెరిగిన భారం..

పూర్వ ప్రాథమిక విద్య, పోషకాహార పంపిణీ, టేక్‌హోం రేషన్ విధానం అమలుతో అంగన్‌వాడీలపై పనిభారం పెరిగింది. దీనికి తోడు యాప్‌ల్లో సాంకేతిక సమస్యలు, పెద్ద వయసు ఉన్న కార్యకర్తలకు ఆ యాప్‌లను సమర్థంగా వినియోగించే నైపుణ్యం లేకపోవడం, క్షేత్రస్థాయి పర్యటన తదితర వివరాలన్నీ యాప్‌లోనే పొందుపరచాల్సి ఉండటంతో వారికి సాంకేతికంగా పెద్ద సమస్య అవుతోంది. ఫలితంగా పని ఒత్తిడి పెరిగింది.అంగన్‌వాడీ సెంటర్ లేనిచోట మినీ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. వీటిల్లో ఇద్దరు చేయాల్సిన పని ఒక్కరే చేయాల్సి వస్తుంది. దీంతో వారికి అదనపు భారం తప్పడం లేదు.

అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలి

వై సత్యవతి, అధ్యక్షురాలు, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్

ఐసిడిఎస్ లక్ష్యాలకు అనుగుణంగా అంగన్‌వాడీ కేంద్రాలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీలపై చిన్నచూపు చూడటం బాధాకరం. ప్రభుత్వం ఇస్తున్న వేతనాలు ం. పెరుగుతున్న నిత్యావసరాలకు ఏ మాత్రం సరిపోవడం లేదు. మినీ వర్కర్లకు కనీస వేతనాలు అందించి అదుకోవాలి. కూటమి ప్రభుత్వం అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి.

అంగన్‌వాడీలను ప్రభుత్వం ఆదుకోవాలి

ఈదర అన్నపూర్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్

చాలీచాలని వేతనాలతో అంగన్‌వాడీల కుటుంబ పోషణకు సరిపోవడం లేదు. అప్పులు చేసి జీవనం సాగించాల్సి వస్తుంది. బారెడు చాకిరీ చేస్తున్నా అరకొర వేతనాలే ఇస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించి ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అంగన్‌వాడీలకు పని భారం తగ్గించాలి. యాప్‌ల ద్వారా వచ్చే ఇబ్బందులను ఎప్పటికప్పుడు సమీక్షించి సమస్యలను త్వరగా పరిష్కరించాలి.

పారిశ్రామిక సందర్శనలో విద్యార్థులు

పారిశ్రామిక సందర్శనలో 'పేస్' విద్యార్థులు

ప్రజాశక్తి-టంగుటూరు : పారిశ్రామిక సందర్శనలో భాగంగా స్థానిక పేస్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ఒంగోలులోని జాజీ టెక్నాలజీని బుధవారం సందర్శించారు. కంప్యూటర్ విభాగం తతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పారిశ్రామిక సందర్శనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాజి టెక్నాలజీస్ హెచ్‌ఆర్ మేనేజర్ బిందు సాఫ్ట్‌వేర్ రంగంలోని ఉపాధి అవకాశాలు గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా పేస్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ మట్లాడుతూ తరగతి గదిలో చదువుతో పాటు విజ్ఞానాన్ని సాధించేందుకు పారిశ్రామిక సందర్శన ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ జి.కోటరెడ్డి, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ జివికె. మూర్తి, విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ వీరాంజనేయులు, డీన్ ఆఫ్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్స్ కె.రూప అక్కేష్, పాలిటెక్నిక్ కంప్యూటర్ విభాగం హెచ్‌ఒడి బి.సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'పల్లెపాలెం తీరంలో 'స్వచ్ఛత హీ సేవ'

ప్రజాశక్తి-కొత్తపట్నం

స్వచ్ఛతహీ సేవ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా కొత్తపట్నం పల్లెపాలెం వద్ద తీరం వద్ద స్వచ్ఛత కార్యక్ర మం నిర్వహించారు. ఒంగోలు నెహ్రూ యువ కేంద్రం, కొత్తపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కౌట్స్ అండ్ గైడ్స్‌కు 110 మంది విద్యార్థులు, ఒంగోల్ క్విజ్ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఎన్‌సిసి విద్యార్థులు పల్లెపాలెం సముద్ర తీరంలో స్వచ్ఛత కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ యువ కేంద్రం యువజన అధికారి కమల్హా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలన్నారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా ట్రైనింగ్ కమిషనర్ కొణిజేటి వెంకట శేషారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వచ్ఛతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలన్నారు. ప్లాస్టిక్‌ను నిషేధించాలని కోరారు. తొలుత గాంధీ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పి.వెంకట్రావు, గైడ్స్ టీచర్ పద్మశ్రీ, స్కౌట్స్ టీచర్ కోటేశ్వరరావు, స్టేప్ అధికారి శ్రీమన్నారాయణ ,క్విజ్ ఇంజినీరింగ్ కాలేజి సిబ్బంది, కొత్తపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి మద్దిపాడు : ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని మద్దిపాడు ఎస్ఐ శివరామయ్య తెలిపారు. మండల పరిధిలోని వెల్లంపల్లి గ్రామంలో బుధవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వాహనాలకు సంబంధించిన పత్రాలను పరిశీలించారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులకు ఎక్కించరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అభినవ్ బుద్ధను అభినందిస్తున్న రమణా వెంకాయమ్మ

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-టంగుటూరు : టంగుటూరులోని చైతన్య స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న తుల్లిబిల్లి అభినవ్ బుద్ధ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు స్కూల్ కరెస్పాండెంట్ ఎన్‌వి.రమణ, వెంకాయమ్మ తెలిపారు. ఈ సందర్భంగా అభినవ్‌బుద్ధను పాఠశాల ఉపాధ్యాయులు, అంబేద్కర్ నగర్ యువకులు, టి .క్రాంతి, కె. రాజు,యన్. ప్రదీప్, విజయ్, శ్రీధర్, బాలాజీ తదితరులు అభినందించారు.

విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి- టంగుటూరు : మండల పరిధిలోని మర్లపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి గుమ్మా కీర్తన అండర్–14 బాలికల విభాగంలోనూ, రావూరి జస్వంత్ బాలుర విభాగంలోనూ రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సరసరాజు, పీడీ కౌసల్య తెలిపారు. గత 28న శింగరాయకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసరాజు, పీడీ కౌసల్య, ఉపాధ్యాయులు అభినందించారు.

జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-కొండపి

మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు మండల స్థాయిలో నిర్వహించిన చెకుముకి పోటీల్లో ప్రతిచూపి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు జెవివి నాయకుడు జి.నాగేశ్వరరావు తెలిపారు. కొండపి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి ఐ.మధు, 9వ తరగతి విద్యార్థి గుప్త, పదోతరగతి విద్యార్థి ఐ.చంద్రశేఖర్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఉప్పలపాడులోని పాపారావు పబ్లిక్ స్కూల్‌కు చెందిన 8వ తరగతి విద్యార్థిని ఎం.యామిని, 9వ తరగతి విద్యార్థిని ఎస్.సౌమ్య, 10వ తరగతి విద్యార్థిని పివి.విజయశ్రీ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను కొండపి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిహెచ్.సుబ్బారావు, ఆరోగ్య పర్యవేక్షకులు కోటపాటి లక్ష్మి నరసింహం, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలి

మున్సిపల్ కార్యాలయం వద్ద యుటిఎఫ్ నాయకుల నిరసన

ప్రజాశక్తి - చీరాల

మున్సిపల్ ఉపాధ్యాయుల దీర్ఘకాలిక అపరిష్కృత సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట బుధవారం సత్యాగ్రహ దీక్ష నిర్వహించారు. దీక్షను యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు ప్రారంభించారు. ముందుగా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పంచాయతీరాజ్ ఉపాధ్యాయులు పొందే అన్ని సౌకర్యాలను మునిసిపల్ ఉపాధ్యాయులకు వర్తింప చేస్తూ జీఓ నెంబర్ 84ను 24 జూన్ 2022న విడుదల చేసిందని అన్నారు. అప్పటి నుండి నేటి వరకు మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని అన్నారు. దీనికి నిరసనగా యూటీఎఫ్ దశలవారీ పోరాటం ప్రకటించినట్లు తెలిపారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న పిఎఫ్ సౌకర్యాన్ని వెంటనే కల్పించాలని కోరారు. బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ ప్రకటించాలని అన్నారు. మున్సిపాలిటీల్లో ఖాళీగా ఉన్న హెడ్మాస్టర్, స్కూల్ అసిస్టెంట్ పోస్టుల్లో అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలని అన్నారు. మున్సిపల్ పాఠశాలల్లో నాన్ టీచింగ్ సిబ్బందిని నియమించేలా తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ఇలాంటి సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కుర్ర రామారావు, యుటిఎఫ్ జిల్లా కోశాధికారి వెంకటేశ్వరరెడ్డి, జిల్లా సహాధ్యక్షులు బండి బిక్షాలు బాబు, రాష్ట్ర కౌన్సిలర్ పి సురేష్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు బి సీతారామరాజు, యుటిఎఫ్ పట్టణ బాధ్యులు వెలుగొండరెడ్డి, రాజేష్, సిహెచ్ సుబ్బారెడ్డి, కె సుశీల, వి విజయలక్ష్మి, సుకుమారి, ప్రసన్న కుమారి, జ్యోతిర్మయి, పి లక్ష్మి, కె సుబ్రహ్మణ్య కుమార్, బి పిచ్చయ్య, కె శ్రీనివాసరావు, ఎం శ్రీనివాసులు, నాగమల్లేశ్వరరావు, మీర్జాన్, మురళి, మాల్యాద్రి, ప్రభాకర్, డేవిడ్సన్ పాల్గొన్నారు.

రేపల్లె : మున్సిపల్ ఉపాధ్యాయులకు జిపిఎఫ్ సౌకర్యం అమలు చేయాలని, ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని కోరుతూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయులు దీక్షలు నిర్వహించారు. మున్సి పల్ హైస్కూల్లో పనిచేస్తున్న సెకండ్ గ్రేట్ ఉపాధ్యా యులకు సీనియారిటి ప్రకారం పదోన్నతి కల్పించాలని కోరారు. అప్ గ్రేడ్ స్కూళ్ల లో స్కూల్ అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర కమిటి పిలుపుతో సత్యాగ్రహ దీక్షలు నిర్వహిస్తున్నట్లు నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ పట్టణ నాయకులు మరకా శ్రీనివాసరావు, వంగర శ్రీనివాసరావు, డొక్కు శ్రీనివాసరావు, యు మృత్యుంజయరావు, రత్నబాబు, రవిబాబు పాల్గొన్నారు. తొలుత మహాత్మా గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు.

బాపట్ల : మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ సత్యాగ్రహం దీక్ష జిల్లా కేంద్రమైన బాపట్లలో బుధవారం నిర్వహించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జడ వినయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయుల పిఎఫ్ సౌకర్యం, ప్రమోషన్లు, బదిలీలు, హై స్కూళ్ళలో నాన్ టీచింగ్ సిబ్బంది నియామకం, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులకు అర్బన్ ఎంఈఓగా పదోన్నతులు వంటి సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలపై యూటీఎఫ్ రాష్ట్ర వ్యాప్తంగా దశల వారీ పోరాటానికి పిలుపు ఇచ్చిందని అన్నారు. సత్యాగ్రహ దీక్షకు ముందుగా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు నివాళి అర్పించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి మద్దాల సురేష్, ఆడిట్ కమిటీ సభ్యులు తట్టవర్తి సుబ్బారావు, పురం వెంకట సాంబశివరావు, బొంతగోర్ల కోటేశ్వరావు, వై నారాయణ, బి శ్రీనివాసరావు, పి కృష్ణనారాయణ, కన్నేటి ప్రసాద్, ఎ నాగవర్ధనరావు, మన్నెం సురేష్, మేడ వెంకట శివ సాంబయ్య, షేక్ గన్ సయ్యద్ పాల్గొన్నారు.

బాపట్లలో సత్యాగ్రహ దీక్ష చేస్తున్న యుటిఎఫ్ ఉపాధ్యాయులు

చీరాలలో యుటిఎఫ్ దీక్షలో జిల్లా ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు

రేపల్లెలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు సత్యాగ్రహ దీక్ష

ప్లే కార్డులతో నిరసన ప్రదర్శిస్తున్న చేనేత కార్మిక సంఘం నాయకులు

చేనేత రక్షణ కోసం సంఘటిత పోరాటం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో చేనేత పరిశ్రమ రక్షణ కోసం కార్మికులు సంఘటిత పోరాటాలకు సిద్ధం కావాలని ఎపి చేనేత కార్మిక సంఘం (ఏఐటియుసి) రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ, ఎపి చేనేత కార్మిక సంఘం (సిఐటియు) జిల్లా నాయకులు కోరారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా స్థానిక రథం సెంటర్లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద చేనేత కార్మికులు ప్లే కార్డులు చేత బూని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అప్పట్లో మహాత్మా గాంధీ స్వాతంత్ర్య పోరాటంలో విదేశీ వస్త్రాలను బహిష్కరించండి, స్వదేశీ వస్త్రాలను ధరించండని ఇచ్చిన పిలుపుకు దేశవ్యాప్తంగా కోట్లాది మంది చేనేత కార్మికులు రోడ్లపైకి వచ్చి పోరాటాన్ని నిర్వహించారని అన్నారు. అలాంటి నేతన్న పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల కారణంగా చేనేత సంక్షోభంలో కూరుకుపోతుందని అన్నారు. దీంతో ఉపాధి కరువై అప్పుల ఊబిలో ఊరుకు పోతున్న నేతన్న ఆకలి చావులు, ఆత్మహత్యలకు పాల్పతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేతకు కేటాయించిన 11 రకాల రిజర్వేషన్ చట్టం అమలకు నోచుకోకపోవడంతో పవర్ లూమ్ మగ్గాలపై ఇష్టాను సారంగా తయారు చేస్తున్న అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారం చేపటట్టిన తరువాత జీఎస్టీ పేరుతో చేనేతపై వివిధ రూపాల్లో 46శాతం పన్ను విధించి చేనేతను మరింత సంక్షోభానికి గురి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే చేనేతపై జీఎస్టీని రద్దు చేయాలని, 11 రకాల చేనేత రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలని, చేనేతకు శాశ్వత రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఐలవరం గ్రంథాలయం వద్ద గాంధీ విగ్రహానికి చిలప నూలు మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చేనేత నాయకులు దీపాల సత్యనారాయణ, బట్టు నాగమల్లేశ్వరరావు, కె వీర మోహన రావు, కార్మికులు పార్థసారథి, అడిగోపుల ప్రసాదు, జె నాగభూషణం, ఆకురాతి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాధాకృష్ణ

పూర్తిస్థాయిలో అందని పరిహారం

ప్రజాశక్తి - వేమూరు

కృష్ణానది వరదలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం కౌలు రైతులకే ఇస్తామన్న ముఖ్యమంత్రి హామీ పూర్తి స్తాయిలో అమలు కాక పోవడంతో కౌలు రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారని కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై రాధాకృష్ణ ఆరోపించారు. కొల్లూరు మండలం చిలుమూరు లంక గ్రామంలో ఆయన కౌలు రైతులను కలసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ క్రాప్ ఆన్ లైన్ కాలేదనే పేరుతో సాగు రైతులను గుర్తించలేదని అన్నారు. చాలా చోట్ల భూయజమాని పేరుతోనే పంట నష్టాలను నమోదుచేశారని అన్నారు. లంక గ్రామాల్లో పసుపు, కంద, అరటి పంటలు ఎకరాకు రూ.లక్ష నుండి రూ. 1.50లక్షలపైన పెట్టు బడులు పెట్టారని అన్నారు. కాని పరిహారం మాత్రం రూ. 14వేలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆగ్రహ వ్యక్తం చేశారు. ఖరీఫ్ సీజన్ వరకు ఉచిత పంటల భీమాని అమలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం నష్టపోయిన వాస్తవ సాగు రైతులందరినీ గుర్తించాలని కోరారు. లేకుంటే భీమా పరిహారం సైతం భూయజమానులకే పోతుందన్నారు. ఇప్పటికైనా పరిహారం అందని కౌలు రైతుని గుర్తించాలని అన్నారు. నష్ట పరిహారం, భీమా పరిహారం కౌలు రైతులకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పేరుతో వ్యవసాయ ఖర్చులకు ఇచ్చే పెట్టుబడి సహాయం రూ.20వేలు కౌలు రైతులకు ఇవ్వాలని కోరారు. రభీలో సాగు చేసే పంటలకు అవసరమైన, నాణ్యమైన విత్తనాలు ఉచితంగా ఇవ్వాలని కోరారు. మొక్కజొన్న విత్తనాల ధరలు గతేడాది కంటే 100 శాతం పెరిగాయని అన్నారు. ఇలాంటి సమస్యల పరిష్కారానికి 8న విజయవాడలో యంబి విజ్ఞాన కేంద్రంలో జరిగే రాష్ట్ర సదస్సులో కౌలు రైతులు పాల్గనాలని కోరారు. మండలంలో వివిధ లంక గ్రామాల్లో పర్యటించి రైతులకు కరపత్రాలు ఇచ్చి ప్రచారం నిర్వహించారు. కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తోడేటి సురేష్, కౌలు రైతు నాయకులు జంపాని వెంకటప్రసాద్ పాల్గొన్నారు.

ఎంఎల్ఎ ఏలూరిని కలిసిన మారిటైం బోర్డు ఛైర్మన్ సత్య

రాష్ట్ర అభివృద్ధిలో కీలకం కావాలి

ప్రజాశక్తి - ఇంకొల్లు

రాష్ట్ర అభివృద్ధిలో మారిటైం బోర్డు కీలక భూమిక పోషించాలని ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు చైర్మన్‌గా నూతనంగా నియమితులైన టీడీపీ యువనేత దామచర్ల సత్యకు ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు సూచించారు. తాడేపల్లిలో ఎంఎల్ఎ ఏలూరిని దామచర్ల సత్య మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోర్టులు, హార్బర్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పోర్టులు, హార్బర్లు సంబంధిత శాఖపై మరింత పట్టు సాధించాలని అన్నారు. పరిశ్రమలు ఎక్కువగా రాష్ట్రానికి వచ్చేలా కృషి చేయాలని అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చి యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చేందుకు కృషి చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని అన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు లభిస్తుందనేందుకు సత్య ఉదాహరణ అని అన్నారు. పదవికి వన్నె తెచ్చి ఉమ్మడి ప్రకాశం జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. ఆయన వెంట చినగంజాం, ఇంకొల్లు టిడిపి అధ్యక్షులు పొద వీరయ్య ,నాయుడు హనుమంతరావు, టిడిపి వాణిజ్య విభాగపు కార్యదర్శి కొండగుంట శ్రీహరి, బత్తుల శీను, ధూళిపాల వెంకటస్వామి ఉన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకుందాం

ప్రజాశక్తి - బాపట్ల

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణ చేసే ప్రయత్నాలను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్దనున్న గాంధీ విగ్రహానికి వినతి పత్రం బుధవారం అందజేశారు. గాంధీ జయంతి సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు ఎన్ కోటేశ్వరరావు పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ మాట్లాడుతూ అనేక త్యాగాల ఫలితంగా విశాఖ స్టీల్ ప్లాంట్ సాధించుకున్నామని అన్నారు. ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు పేరుతో 32 మంది బలిదానంతో స్టీల్ ప్లాంట్ అప్పట్లో సాధించుకున్నామని గుర్తు చేశారు. అలాంటి ఫ్యాక్టరీని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేసి ఆదాని, అంబానీలకు కట్టబెట్టడానికి చూస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ విరమించుకునే విధంగా మంచి బుద్ధిని గాంధీ మహాత్ముడు ప్రసాదించాలని కోరుతూ గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ కూటమిలోని తెలుగుదేశం, జనసేన విశాఖ స్టీల్ ప్లాంట్‌పై స్పష్టమైనవైఖరితో కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌లో తొలగించిన 4వేల మంది కాంట్రాక్టు కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఓ లక్ష్మణ, జె శామ్యూల్, సిఐటియు నాయకులు కె శరత్ కుమార్, రవి కిరణ్, శ్రీనివాసరావు, నూతలపాటి కోటేశ్వరరావు, వై భాస్కరరావు, కె నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సాగర్ కాలువలకు మరమ్మతులెప్పుడో.?

- ఐదేళ్లుగా పైసా విదల్చని పాలకులు
- చిల్లచెట్లతో మూసుకుపోయిన కాలువలు
- ఏళ్ల తరబడి ఖాళీగా ఉన్న సిబ్బంది పోస్టులు

చిల్ల చెట్లు, పిచ్చిమొక్కలతో నిండిపోయిన ఒంగోలు బ్రాంచి కాలువ

అగ్రహారం మేజరు కాలువకు నీరు రాకుండా ఒంగోలు బ్రాంచి కాలువలో మట్టితో పూడ్చిన వైనం

ప్రజాశక్తి-చీమకుర్తి

సాగర్ కాలువల నిర్వహణ పట్ల ప్రభుత్వం అలసత్వం ప్రదర్శించడంతో గత కొన్నేళ్లుగా సమస్యలు తిష్టవేశాయి. కాలువ మరమ్మతులు, పూడికతీత పనులు చేపట్టకపోవడం, ఖాళీగా ఉన్న వందలాది లస్కర్ పోస్టులు భర్తీ చేయకపోవడంతో కాలువలు కునారిల్లుతున్నాయి. పర్యవసానంగా అటు రైతు లకు సాగునీరు, ఇటు ప్రజలకు మంచినీరు అందని పరిస్థితి దాపురించింది. ఐదేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం కాలువల మరమ్మతులకు, స్కిల్టు పనులకు, జంగిల్ క్లియరెన్స్‌లకు కనీసం ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు.

పూడిపోయిన కాలువలు

రామతీర్థం రిజర్వాయర్ దిగున ఒంగోలు బ్రాంచి కాలువ, దానికి అనుబంధంగా ఉన్న మేజరు కాలువలు నాచు మొక్కలు, పిచ్చి మొక్కలు, పెద్ద చిల్లచెట్లతో నిండిపోయింది. నీరు కిందికి పారుదలకు ఇవి ప్రతిబంధకాలుగా మారాయి. కిందికి నీరొదిలినా ఆ నీరు గమ్యస్థానానికి చేరడానికి చాలా సమయం పడుతుంది. కట్టలు కూడా భారీ చెట్లతో నిండిపోయాయి. ఫలితంగా సీపేజీ ఎక్కువైంది. నీరుపారుదల మందగిస్తుంది. డ్రాపుల రిపేర్లు, పూడికతీత పనులు, జంగిల్ క్లియరెన్స్ పనులు ఐదేళ్లుగా పట్టించుకోలేదు.

మేజర్లకు షట్టర్లు లేవు..

పలు మేజరు కాలువలకు తూములు ఎత్తే శారు. షట్టర్లు పీకేశారు.నీరు సరఫరా చేయాలంటే అడ్డూఅదుపూ లేదు. ఇదేమని అడిగే సాగరు సిబ్బందే లేరు. ఎవరైనా కాలువకు నీరొదులు కోవచ్చు.. ఆపుకోవచ్చు.. మేజర్ల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. రైతులు మాగాణులు వేసు కోవాలన్నా, పొగనాట్లు వేసుకోవాలన్నా నీరుంటే మాత్రం యథేచ్ఛగా వాడుకోవచ్చు. షట్టర్లు ఊడిపోయినా బిగించేవారు లేరు. ప్రభుత్వం మరమ్మతులకు నిధులు కేటాయించకపోవడం వల్ల నీరు వృథా శాతం పెరిగింది. చీమకుర్తి మేజరు-1, మైలవరం మేజరు, కారుమంచి మేజరు, అగ్రహారం మేజరు కాలువలకు షట్టర్లు లేవు. ఊడిపోయి చాలా కాలమైంది. అగ్రహారం మేజరు కాలువ తూము పగలగొట్టి పక్కనపడేశారు. తూము మార్గాన్ని మట్టితో పూడ్చిపారేశారు. ఎవరిష్టానుసారం వారు చేసుకునే పరిస్థితి నెలకొంది.

ఖాళీల భర్తీ ఎప్పుడో.?

గత కొన్నేళ్ళుగా లస్కర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దర్శి సబ్‌డివిజన్ పరిధిలో 30 మంది లస్కర్లు ఉండాల్సి ఉండగా ఇద్దరు మాత్రమే ఉన్నారు. చీమకుర్తి సబ్‌డివిజన్ పరిధిలో 100 మందికి 20 మంది లస్కర్లు మాత్రమే ఉన్నారు. పోస్టులు ఖాళీగా ఉన్నా ప్రభుత్వం వాటిని భర్తీ చేయకపోవడంతో నీటిపారుదల వ్యవస్థ అస్తవ్యస్తం గా మారింది. ఉద్యోగులపై పనిభారం పెరిగింది. కాలువల్లో నీరు నడవాలన్నా, పర్యవేక్షణ లేకపోవ డంతో నీటిపారుదల వ్యవస్థ దెబ్బతింది. చీమకుర్తి ఈఈగా ఒంగోలు డిఈ ఇన్‌ఛార్జిగా ఉన్నారు. దర్శి సబ్‌డివిజన్ డిఈ పోస్టు ఖాళీగా ఉంది. చీమకుర్తి డిఈ ఇన్‌ఛార్జిగా ఉన్నారు. ఇలా ఇన్‌ఛార్జిలపై సాగర్ కాలువల నిర్వహణ నడుస్తోంది.

ప్రభుత్వం స్పందించి సాగర్ కాలువల నిర్వ హణపై, మరమ్మతులపై దృష్టి పెట్టకపోతే రైతాం గం చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. నిధులు కేటాయించడంతో పాటు ఖాళీగా ఉన్న పోస్టులను ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతోనైనా భర్తీ చేసి సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

గాంధీజీకి ఘన నివాళి

టంగుటూరులో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

మద్దిపాడులో నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-చీమకుర్తి

లయన్స్‌క్లబ్, ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో గాంధీజయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంస్థలు, వివిధ రంగాలలో సేవలందించిన చిరు ఉద్యోగులను సత్కరించారు. శ్రీవాసవి యూత్ సహకారంతో 16 మంది రక్తదానం చేశారు. 50 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. గిరిజన గురుకుల పాఠశాలకు రు.10వేల విలువైన ఇత్తడి గంటను అంద జేశారు. స్థానిక ఉర్దూ పాఠశాలలో రు.3లక్షలతో రెనోవేషన్ వేయించారు. ఓ వికలాంగుడికి ట్రైసైకిల్ అందజేశారు. బూదవాడ యుపి పాఠశాలకు మైక్‌సెట్ బహూకరించారు. రామతీర్థంలోని గోశాలకు రు.10వేల ఆర్థికసాయం అందజేశారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రూ.40 వేలతో ఆర్‌ఒ ప్లాంటు ఏర్పాటు చేశారు. ఎస్‌కెఆర్ బధిరుల పాఠశాలకు రూ.2వేలు అందజేశారు. పి నాయుడుపాలెం పాఠశాలకు మైక్‌సెట్ బహూకరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ బి.జవహర్, అధ్యక్షులు నూనె వెంకట హేమసుందరరావు, కార్యదర్శి అంజిరెడ్డి, లయన్స్‌క్లబ్ జిల్లా నాయకులు నూనె వెంకటసుబ్రహ్మణ్యం, చలువాది బదరినారాయణ, లయన్స్‌క్లబ్ డైరెక్టర్ చలువాది రమేష్, నూనె వంశీకృష్ణ, మున్సిపల్ మాజీ చైర్మన్ రాఘవరావు,ఆర్యవైశ్య సంఘం మండల నాయకుడు మద్ది వెంకటరావు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వరరావు,వీరారెడ్డి,నూనె శివ పాల్గొన్నారు.

కొత్తపట్నం : గాంధీ జయంతి సందర్భంగా మండల పరిధిలోని అన్ని పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కొత్తపట్నం గ్రామపంచాయతీ పరిధిలో పలు సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి తీర్మానం చేసినట్లు పంచాయతీ కార్యదర్శి సుజాత తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి శ్రావణి, ఎంపిటిసి వెంకటరావు, వైస్ ప్రెసిడెంట్ గోపి, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

చీమకుర్తిలో ఉద్యోగులను సన్మానిస్తున్న నాయకులు

టంగుటూరు : గాంధీ జయంతి సందర్భంగా ఉపాధి పనులను గుర్తించేందుకు స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సభ నిర్వహించారు. తొలుత మాజీ సర్పంచి బెల్లం జయంతిబాబు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం సుభాషిణి, ఉప సర్పంచి కోటేశ్వరరావు, రైతు నాయకుడు బెజవాడ వెంకటేశ్వర్లు, భారతి , సెక్రెటరీ గోవింద్ , ఉపాధి హామీ పథకం ఇసి దివి కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ కొండయ్య పాల్గొన్నారు. అదేవిధంగా కందులూరు గ్రామ సచివాలయం వద్ద సర్పంచి పసుమర్తి ఈశ్వరమ్మ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు దామచర్ల బసవయ్య, రామిశెట్టి దాసయ్య, సెక్రటరీ బాషా, వెల్ఫేర్ అసిస్టెంట్ దాసరి చంద్రమౌళి, డిజిటల్ అసిస్టెంట్ సుధీర్, అగ్రికల్చర్ అసిస్టెంట్ సుజాత, మహిళా పోలీస్ జెమిని , ఇంజినీరింగ్ అసిస్టెంట్ యశ్వంత్, ఎఎన్‌ఎం రాజ్యలక్ష్మి, ఆశావర్కర్ పంతులమ్మ, పసుమర్తి ఆనంద్, సాయి, శ్రీను పాల్గొన్నారు.

మద్దిపాడు : గాంధీజీ అహింసా మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలి టిడిపి మండల అధ్యక్షుడు మండవ జయంత్ బాబు తెలిపారు. మండల పరిధిలోని దొడ్డవరప్పాడులో గాంధీజయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గురు వర్ధినీ, మాజీ సర్పంచి గోరంట్ల చిరంజీవి , ఎపిఒ ధనుంజయ్ వర్మ, వార్డు మెంబర్లు పాటిబండ్ల శ్రీనివాసరావు, తిరుమలరాజు సుజాత పాల్గొన్నారు.

పెట్లూరులో నివాళులర్పిస్తున్న సర్పంచి

కొండపి : నిస్వార్థం, ప్రేమ,త్యాగానికి మహాత్మా గాంధీజీ ప్రతీక అని పెట్లూరు పంచాయతీ సర్పంచి ఆరెతోటి ఝాన్సీరాణి అన్నారు. పెట్లూరు సచివాలయం వద్ద గాంధీ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ, అంబేద్కర్ చిత్రపటానికి సర్పంచి ఆరెతోటి ఝాన్సీరాణి, ఆరెతోటి బాబూరావు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా కొండపిలోని కామేపల్లి రోడ్డులోనున్న గాంధీజీ విగ్రహానికి నాయకులు పూలవేసి నివాళులర్పించారు.

నివాళులర్పిస్తున్న మంత్రి శ్రీబాలవీరాంజనేయస్వామ

యనాదయ్యకు మంత్రి నివాళి

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు మండలం జమ్ములపాలెం గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు మక్కెన వెంకటరావు తండ్రి మక్కెన యానాదయ్య అనారోగ్యంతో వైద్యశాలలో చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందాడు.. ఈ విషయం గురించి తెలుసుకున్న రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, టిడిపి సీనియర్ నాయకులు దామచర్ల పూర్ణచంద్రరావు యానాదయ్య పార్థివ దేహానిన సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో టంగుటూరు మాజీ సర్పంచి బెల్లం జయంత్ బాబు, నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, మక్కెన కోటేశ్వరరావు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, బెజవాడ రామారావు, కంచర్ల సోమయ్య, మలినేని శేఖర్, గ్రామపెద్దలు తదితరులు ఉన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

రాష్ట్రస్థాయి పోటీలకు పాకల విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఎస్‌జిఫ్‌ఐ రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు శింగరాయ కొండ మండలం పాకల జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు ఎస్.శ్యాంప్రసాద్ తెలిపారు. జిల్లా స్థాయి రెజ్లింగ్ ఎంపికల్లో అండర్-14 విభాగంలో తమ విద్యార్థులు వివిధ వెయిట్ కేటగిరిలలో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పిల్లి.హజరత్తయ్య తెలిపారు. బాలికల విభాగంలో 33 కిలోల విభాగంలో కె.లేఖనందన, 39 కిలోల విభాగంలో కె.రజిత, 46కిలోల విభాగంలో కె.నందిని, 62 కిలోల విభాగంలో కె.స్వరూప, బాలుర విభాగంలో 62 కిలోల విభాగంలో వి. ప్రసన్నకుమార్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లుతెలిపారు. ఈ విద్యార్థులు ఈనెల 3 నుంచి 5వరకూ విజయవాడ సమీపంలోని నున్నాలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలలో పాల్గొన్నుట్లు ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని, విద్యార్థులను గ్రామస్తులు, ఉపాధ్యాయులు, ఎస్‌ఎంసి చైర్మన్ అభినందించారు.

5న సత్య బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-టంగుటూరు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్‌గా దామచర్ల సత్య ఈనెల 5న మంగళగిరిలోని మారిటైం బోర్డు కార్పొరేషన్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు టిడిపి నాయకులు సన్నాహాలు చేస్తున్నారు. కొండపి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల నుంచి మంగళగిరి తరలి వెళ్లేందుకు టిడిపి నాయకులు, కార్యకర్తలు సిద్ధమవుతున్నారు.

మహాత్ముని జీవితం ఆదర్శనీయం

పంగులూరు రోటరీ భవన్ వద్ద గాంధీ జయంతి

గాంధీకి నివాళులర్పిస్తున్న కొత్తపేట కార్యదర్శి రమేష్ బాబు

ప్రజాశక్తి - పంగులూరు

అహింస, ప్రేమ, శాంతి, సమానత్వం ద్వారా మనిషి ఏదైనా సాధించవచ్చని చెప్పిన గాంధీజీ మహెూన్నత వ్యక్తిని నాగాలాండ్ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్, రోటరీ క్లబ్ సెక్రటరీ బత్తుల వీరనారాయణ అన్నారు. స్థానిక రోటరీ భవన్ వద్ద గాంధీ జయంతి బుధవారం నిర్వహించారు. భారత దేశానికి స్వాతంత్రం తీసుకురావడంలో గాంధీజీ అనుసరించిన మార్గం గొప్పదని చెప్పారు. ఆయన మార్గంలో సమాజం పయనిస్తే ప్రపంచవ్యాప్తంగా ఎలాంటి సమస్యలు రావని అన్నారు. ప్రజలంతా శాంతి యుతంగా ఉంటారని అన్నారు. గాంధీజీ మార్గం నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు కాలేషావలి, మాజీ అధ్యక్షుడు కరణం హనుమంతరావు, రోటరీ క్లబ్ క్యాంప్ చైర్మన్ చిలుకూరి వీర రాఘవయ్య, రాఘవరెడ్డి పాల్గొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన గాంధీజయంతి సభలో ఎంపీపీ తేళ్ల నాగమ్మ, ఉపాధ్యక్షులు ఎర్రం శ్రీనివాసరెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు కాసిం, జి రామారావు, ఆర్‌వి సుబ్బారావు పాల్గొన్నారు.

అద్దంకి : రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీజీ 155వ జయంతిని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మీరా బంకు వద్ద గల గాంధీ విగ్రహానికి రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య పూల మాల వేసి నివాళులర్పించారు. గాంధీ అహింస, సత్యాగ్రహం సిద్ధాంతాలతో రక్తపాతం జరగకుండా దేశానికి స్వాతంత్ర్యం సిద్ధింప చేశారని అన్నారు. అటువంటి మహానుభావుని ఆదర్శాలను నేటి తరం ఆచరించాలని కోరారు. ఆయన పరిశుభ్రతకు పెద్దపీట వేశారని అన్నారు. ఆయన స్ఫూర్తితోనే భారత ప్రభుత్వం స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టినదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముగ్గురు పేద పారిశుధ్య కార్మికులకు రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య నూతన వస్త్రాలు బహుకరించారు. శిథిలావస్థలో ఉన్న గాంధీజీ విగ్రహాన్ని తన సొంత నిధులతో బాగు చేయిస్తానని సృజన అధ్యక్షులు దివాకరదత్తు పేర్కొన్నారు. కార్యక్రమంలో రోటరీ ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, షేక్ మొహమ్మద్ రఫీ, విద్వాన్ జ్యోతిచంద్రమౌళి, డాక్టర్ దేవ పాలన, దివాకర దత్తు, నరసింహారావు, సందిరెడ్డి శ్రీనివాసరావు, అద్దంకి లేవి ప్రసాద్, సంకా సుబ్రహ్మణ్యం, కొల్లిపర నాగయ్య, తాళ్లూరి బాబురావు, ఉరిటి శ్రీనివాసరావు, అంజాద్ భాషా, తమ్మన శ్రీనివాసరావు, కొల్లా భువనేశ్వరి, చామర్తి గురుశేఖర్, చిన్ని కామేశ్వరావు, లక్కరాజు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చీరాల : గాంధీజీ సిద్ధాంతం నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కొత్తపేట పంచాయతీ ప్రత్యేక అధికారి శేషయ్య అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా కొత్తపేట పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి బి రమేష్ బాబు ఆధ్వర్యంలో గాంధీ జయంతి నిర్వహించారు. స్వాతంత్ర సమరంలో అందించిన విశేష సేవలను కొనియాడారు.

సంతమాగులూరు : మండలంలోని ఏల్చూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల ఆవరణలోని మహాత్మా గాంధీ విగ్రహానికి గ్రామానికి చెందిన రాక్ స్టార్ షటిల్ ప్లేయర్స్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ అహింసా సిద్ధాంతం యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. దేశానికి స్వాతంత్ర్యం రావటానికి గాంధీ చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులైన జి అనిల్, బ్రహ్మం, బండ్ల శ్రీను, షేక్ బాష, వేగేశ్వరరావు, నాగరాజు, గురు ప్రసాద్, నాగేంద్ర కుమార్ పాల్గొన్నారు.

రేపల్లె : సత్యాగ్రహమే ఆయుధంగా బ్రిటిష్ వారితో అలుపెరగని పోరాటం చేసి దేశానికి స్వాతంత్ర్యం మహాత్మ గాంధీజీ సాధించారని సీఐ మల్లికార్జునరావు అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా బుధవారం పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణంలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర సంగ్రామంలో అహింసా మార్గంలో పోరాడిన మహనీయుడు గాంధీజీ అని కొనియాడారు. ఉప్పు సత్యాగ్రహం, విదేశీ వస్తు బహిష్కరణ, సహాయ నిరాకరణ, క్విట్ ఇండియా వంటి ఉద్యమాలతో రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ధీరుడని అన్నారు. మహాత్మా గాంధీ చేపట్టిన అహింసా సిద్ధాంతం యావత్ ప్రపంచానికే స్ఫూర్తిగా నిలిచిందని తెలిపారు. గాంధీజీ స్ఫూర్తితో మార్టిన్ లూథర్ కింగ్, నెల్సన్ మండేలా వంటి మహానాయకులు తమ దేశాల్లో అణగారిన వర్గాల కోసం పోరాడారని గుర్తు చేశారు. గాంధీ ఆశయాలు, ఆలోచనలు ప్రపంచ శాంతి, సౌభ్రాతృత్వాలకు మార్గదర్శకంగా నిలిచాయని అన్నారు. గాంధీజీ జయంతిని అంతర్జాతీయ అహింసా దినోత్సవంగా జరుపుకుంటారని తెలిపారు. మహాత్మునితోపాటు మచ్చలేని నాయకుడు, కేంద్ర తొలి రైల్వేమంత్రి, దేశ రెండో ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో రూరల్ సీఐ సురేష్ బాబు, ఎఎస్ఐ రాంబాబు, హెడ్ కానిస్టేబుల్ సోము, కృష్ణ, పోతురాజు, పూర్ణ పాల్గొన్నారు.

నగరం : మండలంలోని వెలకపూడి రామకృష్ణ స్మారక కళాశాల్లో గాంధీజీ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధంగా అహింస మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛ, స్వాతంత్రాన్ని అందించిన మహాత్మా గాంధీజీ హృదయల్లో ఎప్పటికీ నిలిచి ఉంటారని అన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ అనగాని హరికృష్ణ మాట్లాడుతూ మహాత్ములు ఎప్పటికీ మన వెంటే ఉంటూ మంచి మార్గంలో నడిపిస్తారని అన్నారు. ఆయన సేవలు మరవలేనివని అన్నారు. కార్యక్రమంలో ఎక్కడమిక్ డైరెక్టర్ వి వెంకటేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ పి వెంకటనారాయణ, ఇంటర్మీడియట్ ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ ఎ శ్రీనివాసరావు, పి నాగరాజు, ఆఫీస్ సూపర్డెంట్ పి అమరేష్‌రెడ్డి, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో జరిగిన గాంధీ జయంతిలో ఎక్సైజ్ ఇన్స్‌స్పెక్టర్ ఎం శ్రీరామ్ ప్రసాద్ పాల్గొన్నారు.

చీరాల : స్థానిక మున్సిపాల్ కార్యాలయంలో మహాత్మా గాంధీ 155వ జయంతి సందర్భంగా వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ బుధవారం నివాళులర్పించారు. సంతబజారులోని తెల్ల గాంధీ, నల్ల గాంధీ విగ్రహాలకు పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

రేపల్లెలో గాంధీకి నివాళి అర్పిస్తున్న సీఐ మల్లికార్జునరావు

నగరంలో గాంధీకి నివాళి అర్పిస్తున్న బుచ్చయ్యచౌదరి

మెడల్స్‌సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

టైక్వాండో పోటీల్లో చిన్నారుల ప్రతిభ

ప్రజాశక్తి - రేపల్లె

పట్టణంలోని కింగ్స్ వే అకాడమీ చిన్నారులు టైక్వాండో పోటీల్లో తమ ప్రతిభతో ఒక సిల్వర్ మెడల్, నాలుగు బ్రాంజ్ మెడల్స్ సాధించారని కింగ్స్ వే అకాడమీ డైరెక్టర్ కె జగన్మోహనరావు తెలిపారు. ఈ పోటీల్లో వివేకానంద విద్యా విహార్ పాఠశాలకు చెందిన ప్రణవ్, సాయి, రాఘవ సిల్వర్ మెడల్, భాష్యం స్కూలుకు చెందిన జి సోహన్ బ్రాంజ్ మెడల్, నారాయణ స్కూల్‌కు చెందిన చరణ్ గౌడ్ బ్రాంజ్ మెడల్, నిఖిలేష్ వర్మ, శిరిడి సాయి హై స్కూల్‌కు చెందిన రోషన్ కుమార్ బ్రాంజ్ మెడల్ సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా మెడల్స్ సాధించిన విద్యార్థులు, కోచ్ రవీంద్రను అభినందించారు.

గ్రామంలో పర్యటిస్తున్న టిడిపి నాయకులు శివప్రసాద్

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

ప్రజాశక్తి - రేపల్లె

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని మంత్రి సత్య ప్రసాద్ సోదరుడు అనగాని శివ ప్రసాద్ అన్నారు. పురపాలక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో స్వచ్ఛత హి సేవా ముగింపు సందర్భంగా ఆయన మాట్లాడారు. పాఠశాలలు, సచివాలయాల వద్ద స్వచ్ఛత సేవా బుధవారం చేపట్టారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. అప్పుడే అంటూ వ్యాధులు దూరంగా ఉంటాయని అన్నారు. చెత్తా, చెదారం, ప్లాస్టిక్ కవర్లు, వ్యర్థ పదార్థాలు పరిసరాల్లో పడవేయకుండా డస్ట్ బిన్లలో వేసుకోవాలని సూచించారు. రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్త చెదారం వేయకుండా ఇతరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. పరిసరాలు పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో కమిషనర్ సాంబశివ రావు, శానిటరీ ఇన్స్‌పెక్టర్ రామచంద్రరావు, సచివాలయ ఉద్యోగులు పవన్ కుమార్, సురేంద్ర కుమార్ పాల్గొన్నారు.

పట్టాలు తప్పిన గూడ్స్ రైలు

పట్టాలు తప్పిన గూడ్స్‌రైలు

ప్రజాశక్తి - వేమూరు

చుండూరు మండలం యడ్లపల్లి రైల్వే గేటు వద్ద తెనాలి నుండి చుండూరు వైపు వస్తున్న గూడ్స్ రైలు గార్డు భోగి పట్టాలు తప్పింది. వెంటనే రైల్వే అధికారులు మరమ్మత్తులు జరిపి మరో పట్టాలు మీదుగా చుండూరు వైపు గూడ్స్ రైలును పంపించారు. దీంతో తిరుపతి టు అదిలాబాద్ కృష్ణ ఎక్స్ప్రెస్ చుండూరులో కొన్ని గంటలుగా నిలిచిపోయింది. గూడ్సు రైలు కావడం, అందులోనూ చివరి గార్డు బోగీ కావడంతో పెను ప్రమాదం తప్పిందని ఊపిరి పీల్చుకున్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - నిజాంపట్నం

ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సీఐ ఆర్ సురేష్ అన్నారు. మండలంలోని చింకపాలెంలో డ్రగ్స్ నిర్మూలన, డ్రంక్ అండ్ డ్రైవ్, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్ మల్టీ లెవెల్ మార్కెటింగ్ పేరుతో రోజురోజుకు సైబర్ మోసాలు పెరిగిపోతున్నాయని అన్నారు. తక్కువ పెట్టుబడి ఎక్కువ లాభాలు అంటూ మోసపూరిత ప్రచారాలతో ప్రజలను బూరడీ కొట్టిస్తున్నారని అన్నారు. ఇటువంటి ప్రచారాల పట్ల అప్రమ త్తంగా, జాగ్రత్తగా ఉండాలన్నారు. సైబర్ మోసగాళ్లు విద్యార్థులు, రిటైర్డ్ ఉద్యోగులు, మధ్యతరగతి ప్రజలను టార్గెట్ చేస్తూ ఆకట్టుకునే ప్రకటనలతో నమ్మిస్తూ మోసం చేస్తున్నారని అన్నారు. ప్రజలు అత్యాశకు పోయి సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకోవద్దని సూచించారు. యువత డ్రగ్స్ కు బానిస కావద్దని అన్నారు. డ్రగ్స్ వాడకం ద్వారా ఆ వ్యక్తి జీవితంపైనే కాకుండా కుటుంబంపైన ప్రభావం ఉంటుందన్నారు. డ్రగ్స్ సేవించిన, అమ్మిన, సరఫరా చేసిన నేరమని అన్నారు. అలాంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన పత్రాలన్నీ వెంట ఉంచుకోవాలని చెప్పారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని చెప్పారు. మద్యం తాగి వాహనాలు నడపద్దన్నారు. తాగి వాహనాలు నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలకు గురై విలువైన ప్రాణాలు కోల్పోవద్దని అన్నారు. తాగి వాహనాలు నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే జరిమానాలతో పాటు జైలు శిక్ష ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ కెకె తిరుపతిరావు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ కెకె తిరుపతిరావు

ఎల్ఐసి అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - అద్దంకి

వార్షికోత్సవంలో ఎబిఎం మస్తాన్

ఎల్ఐసి ఏజెంట్ల ఫెడరేషన్ స్థాపించి 60ఏళ్లయిన సందర్భంగా స్థానిక ఎల్ఐసి బ్రాంచ్ నందు మహాత్మా గాంధీజీ, భారతరత్న లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి ఘనంగా నిర్వహించారు. లియాఫీ సెక్రెటరీ దాసరి వెంకట సుబ్బారావు అధ్యక్షత వహించారు. ఎల్ఐసి బ్రాంచ్ ఎబిఎం షేక్ ఖాదర్ మస్తాన్ మాట్లాడుతూ ఎల్ఐసిలో ఏజెంట్స్ ప్రాత్ర ప్రధానమైనదని, ప్రశంసనీయమైనదని అన్నారు. యూనియన్ ఏర్పడి 60ఏళ్లైన సందర్భంగా ఏజెంట్స్ కృషిని కొనియాడారు. లియాఫీ సెక్రటరీ దాసరి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ భీమారంగంలో వస్తున్న మార్పులను గమనించి సంస్థతోపాటు ఏజెంట్స్ యూనియన్ బలోపేతం అయ్యేవిధంగా ఏజెంట్స్ ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు. కార్యక్రమంలో లియాఫీ ట్రెజరర్ టివిఎస్ శ్రీనివాస్, దుడ్డు మల్లికార్జునరావు, పివి రాజు, మన్నం త్రిమూర్తులు, ఎ వెంకటేశ్వర్లు, స్వామి, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మహాత్ముని స్ఫూర్తితో శాంతియుత జీవనం

మహాత్మునికి నివాళులర్పిస్తున్న బాపట్ల ఎంఎల్ఎ నరేంద్ర వర్మ

ఐలవరంలో గాంధీకి నివాళి అర్పిస్తున్న అంగన్వాడీలు

గాంధీకి నివాళి అర్పిస్తున్న బాపట్ల జడ్జీలు, లాయర్లు

ప్రజాశక్తి - బాపట్ల

భారత స్వాతంత్ర్య సాధన కోసం అహింసా పద్ధతులు అవలంబించిన మహాత్మా గాంధీ ఆశయాలు నేటి యువతరం అలవర్చుకోవాలని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా గడియార స్తంభం, భీమావారిపాలెం సచివాలయం వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహాలకు పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అహింస, త్యాగం వంటి మహాత్ముని ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో జిట్టా శ్రీనివాసరావు, అందెల మల్లేశ్వరరావు, గోలపల శ్రీనివాసరావు, జిట్టా ప్రమీలా రాణి, శీలం శ్రీనివాసరావు, మందపాటి ఆంద్రేయ, వడ్లమూడి వెంకటేశ్వర్లు, భీమా లీలా కృష్ణ, చివుకుల దుర్గాప్రసాద్ శాస్త్రి, భోగిరెడ్డి రమేష్‌రెడ్డి, పల్లం సరోజిని, జి గిరిజారాణి, మాజీ ఎంపీపీ దాసరి యోహాన్, చేజర్ల సతీష్ పాల్గొన్నారు.

అద్దంకి : గాంధీ జయంతి సందర్భంగా తిమ్మాయపాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం పి గంగాధర్ గాంధీజీ చిత్రపటానికి పూల దండలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో పిడి కె సుబ్బారావు, హిందీ పండిట్ నాగేశ్వరరావు, కాశింబి మేడం, తెలుగు ఉపాధ్యాయులు పిచ్చయ్య మాస్టారు, విద్యా కమిటీ చైర్మన్ వెంకటరావు, రికార్డ్ అసిస్టెంట్ చిరంజీవి పాల్గొన్నారు.

భట్టిప్రోలు : మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో గాంధీజీ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఐలవరం గ్రామంలో శివాలయం వద్ద గల గాంధీ విగ్రహానికి ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ డివి లలిత కుమారి, తహశీల్దారు మేకా శ్రీనివాసరావు, ఎస్ఐ ఎం శివయ్య పాల్గొన్నారు.

బాపట్ల : గాంధీ జయంతి సందర్భంగా మున్సిపల్ హై స్కూల్ ఎన్‌సిసి విద్యార్థులు స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా పట్టణంలో పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. పాఠశాల పిడి కత్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మహాత్ముని విగ్రహానికి పాలాభిషేకం చేశారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి వేజెండ్ల శ్రీనివాసరావు, అధ్యక్షులు కోళ్లపూడి ఉపేంద్ర గుప్త, ఏలూరి హరిబాబు, శంకరశెట్టి రమేష్ బాబు, రామ సుబ్బారావు, కొత్త ఆంజనేయ ప్రసాద్, కొల్లా శ్రీనివాసరావు, కోళ్లపూడి సురేష్ పాల్గొన్నారు.

నిజాంపట్నం : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి చేపట్టే కొత్త పనులను గుర్తించేందుకు స్థానిక సచివాలయంలో బుధవారం గ్రామ సభలో ఆయన హాజరయ్యారు. గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల కాలంలోనే రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తూ సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టిందన్నారు. దీంతో రాష్ట్ర ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. గ్రామాల్లో పూర్తి స్థాయిలో పనులు చేసుకునేందుకు ప్రభుత్వ ఉపాధి హామీ పథకం ద్వారా నిధులను కేటాయిస్తుందని అన్నారు. ఉపాధి పథకంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఉపాధి హామీ పనులు గుర్తించి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులను సత్కరించారు. కార్యక్రమంలో మోపిదేవి హరనాథ్ బాబు, సర్పంచ్ పోలేరమ్మ, ఎంపీటీసీ నాజర్ ఖాన్, ఉప సర్పంచ్ మార్కండేయులు, ఎపిఒ జయచంద్ర, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ పాల్గొన్నారు.

బాపట్ల : మహాత్మా గాంధీ తెచ్చిన సంస్కరణలు మహిళా సాధికారతకు పట్టం కట్టాయని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జి వాణి అన్నారు. మహాత్మా గాంధీ 155వ జయంతి సందర్భంగా కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏజి కాలేజీ రోడ్డులో పాత కోర్టు సముదాయం ఆవరణలో గాంధీ విగ్రహానికి అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎం పవన్ కుమార్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి రుక్మిణితో కలసి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ వాణి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విన్నకోట సత్యప్రసాద్, న్యాయవాదులు ఎన్ నరసింహారావు, జడ్ భాషా, భీమా లీలా కృష్ణ, ఆర్ వెంకటేశ్వర్లు, డి భాస్కర్, కె అవినాష్, కె శేష కుమార్, శ్రీరామ మూర్తి, జాకబ్, నాగమోహని, లంబు సాంబయ్య, చలపతిరావు, వై నరేష్, నాగయ్య, లేళ్ల శ్రీను, ఫిలిప్, బండి రామ్మూర్తి, మేకా శ్యామలాదేవి, రవిబాబు, నటరాజన్, స్టాన్లీ, సతీష్ రాజా, బెంజి శరత్ పాల్గొన్నారు.

చెరుకుపల్లి : మహనీయుల త్యాగాలు వెలకట్టలేనివని వైసిపి ఇన్చార్జ్ డాక్టర్ గణేష్ అన్నారు. మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. గుల్లపల్లి, తెలుగుదేశం కార్యాలయం, పంచాయతీ కార్యాలయాల్లో, మండల కార్యాలయాల్లో, చెరుకుపల్లి ఆర్యవైశ్య సంఘం, చేనేత సహకార సంఘ పరిధిలో మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటాలకు నివాళులు అర్పించారు.

రేపల్లె : మహాత్మ గాంధీ చూపిన అహింసా మార్గంలో నడుచుకోవాలని తహశీల్దారు ఎం శ్రీనివాసరావు తెలిపారు. గాంధీ జయంతి సందర్భంగా బుధవారం తహశీల్దారు కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. సత్యమేవ జయతే మార్గం, గాంధీజీ సేవలు వెలకట్టలేనని అన్నారు. గాంధీజీ ఆశయాలను గాంధీజీ బాటలో నడుద్దామని అన్నారు. మహాత్మా గాంధీ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని మంత్రి సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలోని ఓల్డ్ టౌన్లోని గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ అహింసా పద్ధతిలో రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ఘనత గాంధీజీదేనని అన్నారు. దేశ స్వాతంత్ర సంగ్రామంలో జాతి నంతటిని ఒక్కతాటిపై నడిపి అహింసా పద్ధతుల్లో స్వాతంత్ర సముపార్జనకు నాంది పలికారని తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

చీరాలలో గాంధీకి నివాళి అర్పిస్తున్న కరణం వెంకటేష్

నగరంలో గాంధీకి నివాళి అర్పిస్తున్న పోలీసు సిబ్బంది

రేపల్లెలో గాంధీకి నివాళి అర్పిస్తున్న అనగాని శివప్రసాద్

వృద్ధురాలికి దుప్పటి పంపిణీ చేస్తున్న చిన్నారులు

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - పంగులూరు

పుట్టినరోజు సందర్భంగా వృద్ధులు, వితంతువులకు చెన్నైకి చెందిన డొక్కా కమలాకర్, సౌదా దంపతుల కుమార్తె డొక్కా సుస్మిత దుప్పట్లు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పంగులూరు గ్రామంలోని ఈసీఐ చర్చిలో సుస్మితతో పాటు ఆమె సోదరుడు అడ్మిన్ పాల్గొన్నారు. దళిత కాలనీలోని వృద్ధులు, వితంతు మహిళలకు దుప్పట్లను అందజేశారు. అనంతరం చర్చికి వచ్చిన వారందరికీ భోజనాలు వడ్డించారు. కార్యక్రమంలో చర్చి పాస్టర్ రవిరాజు, సుస్మిత మేనమామ ప్రతాప్ పాల్గొన్నారు.

రోడ్లను బాగు చేసుకున్న గ్రామస్తులు

రోడ్ల గుంటలు పూడ్చిన గ్రామస్తులు

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని కొమర్నేనివారిపాలెం గ్రామంలో పర్చూరు - చెరుకూరు ఆర్అండ్‌బి రహదారిలోని గుంతలను గ్రామస్తులు స్వచ్ఛందంగా పూడ్చి వేశారు. రోడ్లు గుంతలు పడి ప్రమాదాలు జరుగుతున్నాయని అధికారులకు అనేకసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోక పోవడంతో స్వంత నిధులతో రోడ్లను బాగుచేసుకున్నట్లు సర్పంచ్ మున్నంగి వెంకట సుబ్బయ్య తెలిపారు. ట్రాక్టర్లతో మట్టిని తెచ్చి గుంతలు పూడ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఎఎన్‌ఎంలు పాల్గొన్నారు.

రీసెర్చ్ స్కాలర్ రచనలు ఆవిష్కరిస్తున్న వెంకటేష్

రీసెర్చ్ స్కాలర్ రచనల ఆవిష్కరణ

ప్రజాశక్తి - చీరాల

ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం పోస్ట్ డాక్టర్ రీచర్చి స్కాలర్ డాక్టర్ పిఆర్‌కె ప్రసాద్ రచించిన గాంధీజీ వ్యాసం భూవిని పావనం చేసిన దివ్య ఆత్మ స్వరూపుడు గాంధీ మహాత్ముడు అనే వ్యాసాన్ని వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ బాబు బుధవారం ఆవిష్కరించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రీసెర్చ్ ష్కాలర్ తేళ్ల రాంబాబు, ఛైర్మన్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దసరా శరన్నవరాత్రులు ప్రారంభం

ప్రజాశక్తి - వేటపాలెం

దసరా నవరోత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీ రాజ్యలక్ష్మి పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను కమిటీ అధ్యక్షులు పొగడదండ వెంకట సుబ్బారావు, సాయని లక్ష్మీనారాయణ, సెక్రటరీ అందే రవికుమార్, రంగిశెట్టి సాంబశివరావు, పొగడ దండ వెంకటరమణ ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో బుధవారం విడుదల చేశారు. అధ్యక్షులు పొగడదండ సుబ్బారావు మాట్లాడుతూ ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.

యథేచ్ఛగా ఇసుక తవ్వకాలు

- అటవీ, సొన పోరంబోకు భూముల్లో తవ్వకాలు
- కలెక్టర్ అనుమతి ఉందంటూ బరితెగింపు

ప్రభుత్వ భూముల్లో ఇసుక తరలిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - వేటపాలెం

ఇసుక కాసులు రాలుస్తోంది. అక్రమార్కులను రూ.కోట్లకు పడగెత్తిస్తుంది. ఇసుక అక్రమ తరలింపును అడ్డుకొనేందుకు నిఘా విభాగం ఉన్నప్పటికీ ఇసుక మాఫియా బరితెగింపు మాత్రం ఆగడం లేదు. రాజకీయ నాయకుల అండదండలతో కొందరు, ధనార్జనతో ఇంకొందరు, ఒకరిని చూసి మరొకరు అడ్డగోలుగా ఇసుక తవ్వకాలకు సిద్ధపడుతున్నారు. మండలంలోని పుల్లరిపాలెం రెవిన్యూ పరిధిలో అధికారులు ఇసుక మాఫియాకు ఊతమందించారు. స్థానిక ఎస్ఐ వెంకటేశ్వర్లు, కారంచేడు పంచాయితీ సెక్రటరీ శ్రీనివాసరావులు ఇసుక మాఫియాకు స్టాంపు వేసి సంతకాలు సైతం చేసి ఇసుక తరలింపుకు అనుమతి స్లిప్పులు ఇచ్చారు. స్లిప్పులపై ఇద్దరి సంతకాలు, అధికారిక ముద్రలు ఉండటం చూసిన స్థానిక అధికారులు విస్తుపోయారు. ఇసుక మాఫియా స్థానిక అధికారులు మీడియాతో మాట్లాడుతూ కలెక్టర్ అనుమతి ఉంది. మీరేం చేసుకుంటారో చేసుకోండి అంటూ నిర్లక్ష్య సమాధానం ఇచ్చారు. వేటపాలెం ఎస్ఐ మరో అడుగు ముందుకేసి అక్కడ ఓ కానిస్టేబుల్‌ను విధుల్లో ఉంచారు. విచిత్రం ఏంటంటే కారంచేడు పంచాయతీ ఫిల్టర్ బెడ్స్‌కు ఇసుక తరలింపుకు అనుమతి రసీదని స్లిప్పులు దగ్గర ఉంచుకొని వాటిపై కారంచేడు పంచాయితీ సెక్రటరీ ముద్ర, సంతకం చేసిఉన్నాయి. సుమారు 50 స్లిప్పులు అందుబాటులో ఉంచుకున్నారు. ఈ స్లిప్పుల వెనకే వేటపాలెం ఎస్ఐ సంతకం, ముద్ర ఉంది. నిజమైన అనుమతి ఉంది అనుకున్నా కూడా వారు తవ్వకాలు జరిపి రవాణా చేస్తున్న తీరు మాత్రం విమర్శలకు కారణమవుతుంది. అటవీ, పోరంబోకు సోన భూముల్లో యదేచ్ఛగా తవ్వకాలు జరిపి తరలిస్తున్నారు. ఈ విషయంపై స్థానిక ప్రజలు తీవ్ర ఆరోపణలు గుప్పిస్తున్నారు. సామాన్య మానవుడు ఇల్లు కట్టుకోవడానికి ఇసుక దొరకని పరిస్థితి నెలకొని ఉంది. ట్రాక్టర్ ఇసుక రూ.4 వేలకు చేరుకుంది. ఈ నేపథ్యంలో ఆ అధికారులు ముద్రలు వేసి సంతకాలు పెట్టి అనుమతులు ఇవ్వడం ఏమిటో జిల్లా ఉన్నతాధికారులకే తెలియాలి. ఇప్పటికైనా ఇసుక మాఫియా ఆగడాలను అరికట్టేందుకు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

ఎస్ఐ, పంచాయితీ కార్యదర్శి సంతకాలతో స్లిప్పులు

ధర్నా చేస్తున్న మహిళా సంఘాల నేతలు

నూతన మద్యం పాలసీని రద్దు చేయాలి

- మహిళా సంఘాల నేతల డిమాండ్
- బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ గాంధీజీ విగ్రహం వద్ద ధర్నా

ప్రజాశక్తి -ఒ ంగోలు కలెక్టరేట్

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన మద్యం పాలసీని తక్షణమే రద్దు చేయాలని, సంపూర్ణ మద్యపాన నిషేధం దిశగా చర్యలు చేపట్టాలని ప్రగతిశీల మహిళా సంఘం(పిఒడబ్ల్యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.పద్మ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అమలు చేయబోతున్న నూతన మద్యం పాలసిన రద్దు చేయాలని కోరుతూ గాంధీ జయంతి రోజున పిఒడబ్ల్యు, ఐద్వా, ఎపి మహిళా సమాఖ్యల ఆధ్వర్యంలో ఒంగోలులో ప్రదర్శన నిర్వహించి బిఎంసి గాంధీ విగ్రహం వద్ద ధర్నా చేపట్టారు. కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య కార్యదర్శి ఎన్.విజయ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బి.పద్మ మాట్లాడుతూ ప్రజల జీవితాల్లో అల్లకల్లోలం సృష్టిస్తున్న నూతన మద్యం పాలసీని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు ఒక మాట వచ్చిన తర్వాత మరొక మాట మాట్లాడడం పాలకులకు అలవాటైందని విమర్శించారు. నూతన మద్యం పాలసీ విధానంలో మద్యంపై వచ్చే ఆదాయం ప్రభుత్వానికి కాకుండా ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పటమే ఈ పాలసీ ప్రధాన ఉద్దేశమన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నాయకురాలు విజయ మాట్లాడారు. కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు ఎస్కె నాగూర్, జి.ఆదిలక్ష్మి బి.రాజ్యలక్ష్మి, బి.గోవిందమ్మ, కె.రాజేశ్వరి, ఎస్.ఇంద్రజ్యోతి, మహిళా సమైక్య ఎం.విజయ, కె.అనంతలక్ష్మి, లక్ష్మి, పిఒడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు శాఖమూరి భారతి, కార్యదర్శి వాకా మంజుల, జిల్లా నాయకులు సిహెచ్ పద్మ, అమ్మాజీ, మహేశ్వరి పాల్గొన్నారు.

మున్సిపల్ టీచర్స్‌కు ఉద్యోగోన్నతి కల్పించాలి..

- యుటిఎఫ్ ఆధ్వర్యంలో సత్యాగ్రహ దీక్ష

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మున్సిపల్ ఉపాధ్యాయులకు ఉద్యోగోన్నతి కల్పించాలని యుటిఎఫ్ ఒంగోలు నగర శాఖ ప్రధాన కార్యదర్శి సిహెచ్.లక్ష్మినారాయణ డిమాండ్ చేశారు. సత్యాగ్రహ దీక్షలో భాగంగా బుధవారం మున్సిపల్ పాఠశాలల సమస్యలపై యుటిఎఫ్ ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో ఒంగోలు కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిహెచ్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మున్సిపల్ హైస్కూల్స్‌లో బోధనేతర సిబ్బందిని తరలించవద్దని, వారిని కొనసాగించాలని కోరారు. హైస్కూల్స్‌లో బోధనేతర కార్యక్రమాలు ఉన్నాయని, వాటిని వారు నిర్వర్తించాలని, దీంతో విద్యా ప్రమాణాలు దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. యుటిఎఫ్

కమిషనర్‌కు అర్జీ ఇస్తున్న యుటిఎఫ్ నేతలు

జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఓవి వీరారెడ్డి, డి.వీరాంజనేయులు మాట్లాడుతూ బోధనేతర సిబ్బందిని హైస్కూల్లో కొనసాగించాలని కోరారు. అనంతరం ఒంగోలు కార్పొరేషన్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావుకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ ఒంగోలు టౌన్ గౌరవాధ్యక్షులు చావలి వెంకటరమణ, శేషగిరి, కార్యదర్శి పివి నారాయణ, భాస్కర్, రామకష్ణ, రవి, చిన్న స్వామి, అబ్దుల్ హై పాల్గొన్నారు.

పిఆర్‌సి కమిటీని వెంటనే నియమించాలి

యుటిఎఫ్ జిల్లా కమిటీ డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పే రివిజన్ కమిషన్‌ను ప్రభుత్వం వెంటనే నియమించాలని యుటిఎఫ్ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. ఒంగోలు యుటిఎఫ్ భవన్‌లో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రకాశం జిల్లా శాఖ విస్తత కార్యదర్శి వర్గ సమావేశం బుధవారం అధ్యక్షుడు ఓవి వీరారెడ్డి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో పిఆర్‌సి కమిటీని వెంటనే నియమించాలని తీర్మానం చేసింది. జిల్లా ప్రధాన కార్యదర్శి డి .వీరాంజనేయులు మాట్లాడుతూ పని సర్దుబాటు ప్రక్రియలోని గ్రీవెన్స్‌ను వెంటనే పరిష్కరించాలని, ఆర్థిక బకాయిలను వెంటనే విడుదల చేసి ఉపాధ్యాయులు ఆర్థిక ఇబ్బందులు తొలగించాలని కోరారు. యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్.రవి మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయులను విద్యాశాఖలో విలీనం చేశారే తప్ప ఒక్క సమస్య పరిష్కరించకపోవటంతో దశలవారీగా పోరాటానికి పిలుపునిచ్చారన్నారు. ఈ పోరాటాన్ని మున్సిపల్ ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని తక్షణమే ప్రభుత్వం

మాట్లాడుతున్న వీరాంజనేయులు

స్పందించి మున్సిపల్ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం అక్రమ బదిలీలకు తెర లేపుతుందని వీటిని ప్రభుత్వం ఆపాలని, గత ప్రభుత్వం చేసిన తప్పులను ఈ ప్రభుత్వం చేయకుండా ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలని కోరారు. సహాధ్యక్షుడు షేక్ అబ్దుల్ హై మాట్లాడుతూ సిపిఎస్ ని రద్దుచేసి ఓపిఎస్‌కు పునరుద్ధరించాలని కోరారు. సహాధ్యక్షురాలు ఉమామహేశ్వరి మాట్లాడుతూ జిల్లాలో పదోన్నతుల ప్రక్రియలు కొనసాగించాలని కోరారు కోశాధికారి ఎన్ చిన్నస్వామి సంఘ ఆర్థిక నివేదికను ప్రవేశపెట్టారు. సమావేశంలో జిల్లా ఆఫీస్ బేరర్స్, రాష్ట్ర కౌన్సిలర్లు, ఆడిట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కుట్రపూరిత వైఖరిపై పోరాడాలి

- కార్మిక సంఘాల ఐక్యవేదిక డిమాండ్ - ఒంగోలు కలెక్టరేట్ వద్ద నిరసన దీక్ష

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై కేంద్ర కుట్రపూరిత వైఖరిపై రాష్ట్ర ప్రభుత్వం పోరాడాలని కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాలు సిఐటియు, ఏఐటియుసి, ఏఐఎఫ్‌టియు(న్యూ), ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో బుధవారం ఒంగోలు కలెక్టరేట్ వద్ద రెండో రోజు నిరసన దీక్షలు కొనసాగాయి. దీక్షలకు సీఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, అధ్యక్షత వహించారు. దీక్షలను విశ్రాంత ఆర్‌జెడి, ఒంగోలు అభివృద్ధి వేదిక అధ్యక్షులు తాటిపర్తి గోపాల్‌రెడ్డి ప్రారంభించి..మాట్లాడారు. విశాఖ ఉక్కు పరిరక్షణకు కార్మిక సంఘాలు చేస్తున్న పోరాటానికి తన పూర్తి మద్దతు ఉంటుందన్నారు. విశాఖ ఉక్కు

నిరసన దీక్షలో పాల్గొన్న నాయకులు

ప్రైవేటీకరణ జరిగితే రాష్ట్రంలో ఎక్కడ ప్రభుత్వ పరిశ్రమ అంటూ ఉండదని తెలిపారు. ఈ దీక్షలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎండి యాసిన్, ఏఐఎఫ్‌టియు న్యూ జిల్లా కార్యదర్శి ఎంఎస్ సాయి, ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి ఆర్ మోహన్ ప్రసంగించారు. దీక్షలకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్‌కె సైదా, నగర అధ్యక్షురాలు తురకపల్లి నాగలక్ష్మి ప్రసంగించారు. సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు దీక్షలకు మద్దతుగా మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు, ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.అయ్యప్పరెడ్డి, సిఐటియు నగర కార్యదర్శి తంగిరాల మహేష్, దామా శ్రీనివాసులు, తంబి శ్రీనివాసులు సామ్రాజ్యం, విజయ, బివి.రావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి, ఏఐటియుసి జిల్లా నాయకులు ఎస్‌డి సర్దార్, శ్రీరామ శ్రీనివాసరావు, విద్యార్థి జేఏసీ కన్వీనర్ రాయపాటి జగదీష్, పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు ఎల్.రాజశేఖర్, శ్యామ్ కుమార్, ఏపిటిఎఫ్ నాయకులు సుబ్బారావు పాల్గొన్నారు.

మహాత్ముని స్ఫూర్తితో జిల్లా అభివృద్ధి

రాష్ట్ర మంత్రి డాక్టర్ స్వామి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జాతి పిత మహాత్మా గాంధీజీ స్ఫూర్తితో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమం, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, సచివాలయాలు, వాలంటీర్ల శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతి సందర్భంగా ఒంగోలు గాంధీ రోడ్డు లోని ఆయన విగ్రహానికి రాష్ట్ర మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం చావిడి భవనాన్ని వారు పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, ఒంగోలు ఆర్డీవో జివి సుబ్బారెడ్డి, తహాశీల్దార్ వాసు, ఇతర అధికారులు, మాజీ ఏఎంసి ఛైర్మన్ అయినాబత్తిన ఘనశ్యామ్, గోల్డ్ మర్చంట్స్ అసోసియేషన్ తాతా ప్రసాద్, కొల్లిపల్లి సురేష్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలి..

కలెక్టర్ జె.వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

మన పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఎలా ఉంచుకోవాలి.? అనే అంశాల గురించి విద్యార్థులు తగిన అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి కోరారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు, నెహ్రూ యువకేంద్ర నేతృత్వంలో సూర్యలంక బీచ్ క్లీనింగ్ కార్యక్రమం జరిగింది. సూర్యలంక బీచ్‌ని పరిశుభ్రంగా ఉంచి పర్యాటకులను ఆకర్షించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం స్టేట్ డైరక్టర్ అన్నుమన్‌ప్రసాద్ దాస్, జిల్లా పంచాయతీ అధికారి వి.రవికుమార్, మున్సిపల్ కమిషనర్ నిర్మలకుమార్, డిఎల్‌పివో శరత్‌బాబు, లీడ్‌బ్యాంక్ మేనేజర్ శివకృష్ణ, మెరైన్ సిఐ లక్ష్మారెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్లు కిరణ్మయి, కృష్ణకుమారి, కె.రాజేంద్ర పాల్గొన్నారు.

యుగపురుషుడు మహాత్మాగాంధీ..

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

అహింసావాదంతో భారతజాతికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన యుగపురుషుడిగా జాతిపిత మహాత్మాగాంధీ చరిత్రలో నిలిచారని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు. స్థానిక కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో గాంధీ జయంతి కార్యక్రమం జరిగింది. స్థానికంగా ఏర్పాటు చేసిన గాంధీజీ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మీడియాతో కలెక్టర్ మాట్లాడారు. జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయులు గాంధీజీ అని కలెక్టర్ తెలిపారు. గాంధీజీ చేసిన కృషిని భావితరాల ప్రజలకు వివరించాలన్నారు. పరిసరాలు, పర్యావరణం పరిశుభ్రంగా ఉంటే స్వయం సమద్ధి ఉండే సమాజం నిర్మించగలమన్నారు. అహింసావాదంతో గొప్ప ఉద్యమాలు నడిపిన గాంధీజీ ప్రజలందరికీ స్ఫూర్తిగా నిలిచారని జిల్లా

గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్

సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ అన్నారు. పరిశుభ్రమైన సమాజ నిర్మాణం కొరకు ఆయన చేపట్టిన కార్యక్రమాలు ప్రజలను చైతన్య పరుస్తున్నాయన్నారు. ప్రభుత్వ యంత్రాంగం ఆయనను స్ఫూర్తిగా తీసుకుని చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో పౌర సరఫరాల సంస్థ డిఎం చంద్రశేఖర్, కలెక్టరేట్ ఏవో జివి సుబ్బారెడ్డి, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

కుల నిర్మూలన కోసం సమరశీల ఉద్యమాలు

కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రఘురాం

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

అణగారిన సామాజిక తరగతుల ఆత్మ గౌరవం, సమానత్వం, కుల నిర్మూలన కోసం సమరశీల ఐక్య ఉద్యమాలు నిర్వహిద్దామని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రఘురామ్ పిలుపునిచ్చారు. కెవిపిఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం ఒంగోలులోని కెవిపిఎస్ జిల్లా కార్యాలయం వద్ద, గాంధీనగర్‌లో సంఘ జెండాల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు అట్లూరి రాఘవులు జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ నెల 10 వరకు రాష్ట్ర వ్యాప్తంగా సంఘ జెండాల ఆవిష్కరణల కార్యక్రమం కొనసాగుతోందని తెలిపారు. గత 26 ఏళ్ల కెవిపిఎస్ ఉద్యమ ప్రస్థానంలో నేటికీ కొనసాగుతున్న అంటరానితనంపై వందలాది ప్రతిఘటన ఉద్యమాలు నిర్వహించడంతో పాటు ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఏర్పాటు, శ్మశాన స్థలాల జీఓ సాధన, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, డప్పు గుర్తింపు, పెన్షన్, చర్మ కారుల పెన్షన్ లాంటి మహత్తర విజయాలు సాధించామని తెలిపారు. ఎన్ని సాధించినా నేటికీ దళితులపై జరుగుతున్న దౌర్జన్యకాండ మాత్రం ఆగడం లేదన్నారు. దళితుల సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కుల కోసం సామాజిక తరగతులందరినీ ఐక్యం చేయాలని, ఐక్య ఉద్యమాలు

జెండాను ఆవిష్కరిస్తున్న కెవిపిఎస్ నేతలు

నిర్వహించాలని పిలుపునిచ్చారు. చీకటి శ్రీనివాసరావు, అట్లూరి రాఘవులు మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన మనువాద, మతోన్మాద మోడీ బిజెపి ప్రభుత్వం దుర్మార్గమైన పాలన చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అమ్మేస్తుందన్నారు. దళితులకు రక్షణగా ఉన్న చట్టాలను మారుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితుల హక్కులు కాలరాస్తున్న ఇలాంటి పరిస్థితుల్లో దళితులకు న్యాయం ఎక్కడ? అనే ప్రశ్న వస్తుందని, దళితుల రిజర్వేషన్లు కాపాడుకోవడానికి, రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి, దళితుల చట్టాలను, హక్కులను రక్షించడానికి దళితులందరికీ సమాన అవకాశాలు, సమాన హక్కులు ఉండాలని.. ఐక్య పోరాటాలకు కెవిపిఎస్ కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి టి మహేష్, ఆవాజ్ జిల్లా నాయకులు సయ్యద్ హుస్సేన్, టి దాసు, పీరు, సురేష్, జాన్ భాషా, పంది రంగయ్య, షేక్ జబ్బార్, తదితరులు పాల్గొన్నారు.